LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

సంపుటి:74 సంచిక:29 18.7.2003 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00



NOKIA 3315

M.No. 3315, R220 సెల్‌ఫోన్లు కొనుగోలుపై

Airtel magic Starter Pack మరియు

రూ.300/-ల టాక్‌టైమ్ ఉచితం

ఈ ఆఫర్ జూలై 22వ తేది వరకు మాత్రమే *

* స్టాకు ఉన్నంత వరకు మాత్రమే

బాలాజి వాచ్ & ఎలక్ట్రానిక్స్

కాపువీధి ఎదురు, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 3100010



SAMSUNG R220

పిసిసి కర్తవ్యం పార్టీకి పాతర పెట్టడమా?

తాము కూర్చున్న కొమ్మను తామే నరుక్కునే విద్యలో ఆంధ్ర కాంగ్రెస్ నేతలు మహా బాగా రాణిస్తున్నారు. ఒకరి మీద ఒకరు పోటీలు పడి మరీ ఈ విద్యాప్రదర్శనలో తమ ప్రావీణ్యాతను ప్రదర్శిస్తున్నారు. ఇందులో అందరి కంటే పిసిసి అధ్యక్షుడు సత్యనారాయణ రావు ముందు మిగలడం మరీ వోషం. ఆ మాత్రం ఆధిక్యత చూపకుంటే పిసిసి నేతృత్వానికి అర్థం వుండదు కదా.

ఎన్నికలకు ఇంకా ఏడాది పైన వ్యవధి వున్నప్పటికీ - రాష్ట్రంలో కాంగ్రెస్ వాదులలో మాత్రం కొంత ఆశ మోసు లెత్తి వుంది. చంద్రబాబు అన్నా, ఆయన పరిపాలనా అన్నా ప్రజలలో వెగటు పుట్టి వుందని; కొంచెం వళ్లు దగ్గర పెట్టుకుని పని చేస్తే కాంగ్రెస్‌కు మరొక అవకాశం ఇవ్వడానికి ఓటర్లు సుము ఖంగా వున్నారన్న అభిప్రాయం సర్వత్రా వ్యాపించడమే అందుకు కారణం. కాంగ్రెస్ కార్యకర్తలలో ఆశలే కాదు; తెలుగు దేశంలో నిరాశ కూడా వ్యాపించి వుంది. సాక్షాత్తు ముఖ్యమంత్రి తన చర్యలు, మాటల ద్వారా తరచు ఈ భావనలకు అవకాశం ఇస్తున్నారు. తనకు దూరమైన ఓటర్లను తిరిగి రాబట్టుకోవడానికి ఆయన చేయని ప్రయత్నం లేదు. మహానాడులో కోటి వరాలు ప్రకటించింది కూడా అందుకనే సంగతి జగమెరిగిన సత్యం.

ఇంతటి మంచి సానుకూల వాతావరణంలో కాంగ్రెస్ నేతల ప్రవర్తన మాత్రం కడివెడు పాలకుండలో చిటికెడు విషం చిలకరించినట్లు వుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏ దిశలో నడుస్తున్నదో, ఎటు పోతున్నదో అర్థంకాక కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు తలబాదుకునే పరిస్థితి కల్పిస్తున్నారు వారు. గత వారంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ శిక్షణా శిబిరంలో జరిగిన అల్లరి ఒక్కటి చాలు ఈ ధోరణి ఎంతగా శృతిమించి పోయిందో అర్థం చేసుకోవడానికి. ఆ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిసిసి నేత స్వంత మనిషి; డిసిసి నియామకాల సమయంలో తతిమా వారితో పేచీ పెట్టుకొని మరీ అతడికి పదవి ఇప్పించాడు సత్యనారాయణరావు. అదే డిసిసి అధ్యక్షుడి నిర్వహణలో కాంగ్రెస్ శిక్షణా శిబిరం నడుస్తుంటే శాసన సభ్యురాలు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి అల్లరి సృష్టించారు. దాదాపు నాలుగు గంటల పాటు సభ జరగనివ్వకుండా రౌడీ మూకను పోగేసుకుని వచ్చి మరీ జగడం పెట్టుకున్నారు. ఆమె నిరసనకు కారణం - సిఎల్పీ నేత వై.ఎస్.రాజశేఖర రెడ్డి ఫోటో వేదిక మీద లేకపోవడం. నిజానికి వేదిక మీద రాష్ట్ర నాయకులెవ్వరి ఫోటోలు లేవు. సోనియా గాంధీ, ఎఐసిసి ప్రతినిధి గులాంనబి అజాద్, పిసిసి అధ్యక్షుల ఫోటోలు మాత్రమే వున్నాయక్కడ. సిఎల్పీ నేత బొమ్మలు పెట్టే సాంప్రదాయం కాంగ్రెస్‌లో లేదు. ఎఐసిసి సమావేశంలో కూడా రాజ్యసభ నాయకుడు మన్మోహన్ సింగ్ ఫోటో ఎప్పుడు పెట్టలేదు. రాజశేఖరరెడ్డి కూడా ఈ సాంప్రదాయాన్ని పాటించిన దాఖలాలు లేవు. గతంలో ఆయన పిసిసి నేతగా, పి.జనార్ధనరెడ్డి సిఎల్పీ నేతగా వున్నప్పుడు కూడా కాంగ్రెస్ సభలలో పిసిసి నేత బొమ్మ ఒక్కటే పెట్టారు. ఈ నేపథ్యంలో ఆ శిక్షణా శిబిరం కూడా రాజశేఖరరెడ్డి ఫోటో జోలికి వెళ్లలేదు. ఆ సభకు ఆయనకు ఆహ్వానం కూడా లేదు. అది కేవలం శిక్షణా శిబిరం మాత్రమే.

> **పిసిసి అధ్యక్షుడు సత్యనారాయణరావు గారి చిలిపి చేష్టలు, అనుచిత వ్యాఖ్యలు, ఒక వర్గంతో అనుబంధితమయ్యే బలహీనత కలగల్సి కాంగ్రెస్ పరువు తీస్తున్నాయి; పార్టీలో అల్లరి చేసేవారిది, ఆగాలు సృష్టించేవారిది పైచేయి అవుతున్నది; క్రమశిక్షణ కనుమరుగై పోతున్నది; ఈ పరిణామాలు కాంగ్రెస్ అభిమానులకు హృదయవేదన కల్గించడం తప్ప నేతలలో మాత్రం మార్పు రావడం లేదు.**

ఇది తెలిసీ సబితా రెడ్డి గారు గొడవ పెట్టుకుంటే - పిసిసి అధ్యక్షుడు సత్యనారాయణ రావు అక్కడే వుండి కూడా నిస్సహాయంగా నిలబడిపోయారు. చివరకు శిబిరం జరపలేక, రద్దు చేస్తున్నట్లు ఆయనే ప్రకటించవల్సి వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి ఇంతకుంటే అవమానకర సంఘటన వేరొకటి వుండదు. ఒక రకంగా అది ఆయనకు కూడా అవమానమే. తానెంత చెప్పినా ఆ మహిళా ఎమ్మెల్యే కానీ, ఆమె అనుచరులు కాని శిబిరం జరగనివ్వకుండా అడ్డుకుంటుంటే గట్టిగా మందలించలేక పోయారాయన. ఆమె మీద ఏ చర్య తీసుకున్నా, గట్టిగా మందలించినా రాజశేఖరరెడ్డికి కోపం వస్తుందన్నది ఆయన భయం కావచ్చు. పార్టీలోని తతిమా నేతల పట్ల ఆ మాత్రం గౌరవం చూపడం మంచిదే - కాని, పార్టీ పరువు గంగలో కల్సి పోయేటప్పుడు కూడా కదలిక చూపలేని వాడు రాష్ట్రంలో పార్టీని ఎట్లా నడిపించగలడు.

ఇది చాలదన్నట్లు ఇటీవల ఎఐసిసి నేతల మీద, మొత్తం ఢిల్లీ నేతృత్వం మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం పనిగా పెట్టుకున్నాడు సత్యనారాయణరావు గారు. ఢిల్లీ పెద్దలను పేరు పేరునా ప్రస్తావించి మరీ వ్యంగ్యంగా మాట్లాడుతున్నాడాయన. వాటికి పత్రికలలో వోప ప్రచారం లభిస్తున్నది.

రాష్ట్రంలోని తతిమా నేతలది తలొక దారిగా వుంది. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ఒక్కడు ఒక ప్రక్క, తతిమా వారందరు మరొక ప్రక్కగా చీలిపోయి వుంది కాంగ్రెస్ పార్టీ. పాదయాత్ర తర్వాత రాజశేఖరరెడ్డి పట్ల పార్టీ వర్గాలలో అసూయ పెరగడం ఇందుకు కారణం కావచ్చు. పత్రికలు, కార్యకర్తలు, ఇతర సాధారణ

తరువాయి 7వపేజీలో

ఆస్పత్రులను పాడుపెట్టి ఆరోగ్య అత్యవసర పరిస్థితి ప్రకటన!

రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న విష జ్వరాల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం చేతగాని దాని వలే చతికిలపడి పోతున్నది. దాదాపు నెల రోజుల క్రితం ఈ విష వ్యాధుల ఉనికి కన్పించింది. మొదట్లోనే దాని పట్ల అప్రమత్తం అయివుంటే ఇంత రచ్చ అయి వుండేది కాదు. కాని తెలంగాణా జిల్లాలలో పసి పిల్లల శవాల గుట్టపడే వరకు పత్రికలలో గగ్గోలు చెలరేగే వరకు ఇటు వైద్యాధికారులు, అటు ప్రభుత్వం కూడా ఉదాసీనతత్వం వ్యవహరించడం పెద్ద అనర్థానికి దారితీసింది.

నిజానికి మన రాష్ట్రంలో జపనీస్ ఎన్‌సెఫలిటీస్ అని పిలవబడే మెదడు వాపు వ్యాధి కొత్త జబ్బేం కాదు. ఇంచుమించు రెండు దశాబ్దాల కాలం నుంచి ఇది తరచూ అక్కడక్కడా దర్శనమిస్తూనే వుంది. దానికి నివారణ తప్ప చికిత్స లేదన్న సంగతి డాక్టర్లందరికీ

విషవ్యాధుల విషాద స్థితిలోనూ ప్రచార మాయలేనా?

తెలుసు. పసి పిల్లలలో రోగ నిరోధక శక్తి వుంటే బ్రతికి బట్టకట్టడం; లేకుంటే నిస్సహాయంగా మృత్యువు కౌగిల్లో ఒరిగి పోవడం సహజం. ఈ వ్యాధికారక క్రిమికి పందులు స్థావరాలుగా ఉపయోగపడతాయి. వాటి నుంచి దోమలు, ఆ క్రిములను మోసుకొని వచ్చి పసి పిల్లల శరీరంలోకి ప్రవేశపెడతాయి. హోమియోపతిలో బెల్లడోనా అనే రకం మందు ఈ వ్యాధిని కొంత వరకు ఉపశమింపచేస్తుందన్న అభిప్రాయం వుంది. అందువల్ల పెద్ద డాక్టర్లు కూడా తమ చికిత్స ప్రక్రియతో పాటు ఆ మందును కూడా వాడుతుంటారు.

మెదడు వాపుతో పాటు డెంగ్యూ అనే రకం విషజ్వరం కూడా ప్రమాదకరమైనది. గతంలో ఢిల్లీ నగరం దీనికి ప్రసిద్ధిగా వుండేది. ఇది కూడా మెదడు వాపు వలెనే ప్రాణాంతకమైనది. నెల్లూరు పరిసరాలలో డెంగ్యూ వ్యాధి ఉనికి కన్పి

తరువాయి 6వపేజీలో



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

శాసనసభ్యురాలు, వెంకటగిరి

రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు


మీ పుట్టినరోజు పండుగ మాకు...

అన్యోన్య దాంపత్యంలో పార్వతీ పరమేశ్వరులు, అలుపెరుగని ప్రజా సేవకులు, సామాజిక సేవలో ఢిల్లీ స్థాయి గుర్తింపులు, జిల్లాలో తొలి మహిళా ఎమ్మెల్యేగా చరిత్ర పుటలకెక్కారు. శాసనసభలో లెక్కలేనన్ని సమస్యలపై అనర్గళంగా మాట్లాడి పరిష్కారాలు పొందారు. ప్రజల కోసం నిత్యం పరితపించే మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా వుండాలని కోరుకొంటూ జన్మదిన శుభాకాంక్షలతో...



శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి

ఎం.పి., నరసారావుపేట



బుర్రా నాగార్జునరెడ్డి

నెల్లూరు

ప్రపంచ బ్యాంక్ గద్దలను తరమగల్గింది ప్రజా చైతన్యమే!



రాష్ట్ర గవర్నర్ బర్నాలా దంపతులకు మునిసిపల్ హారనన్నాసం అనంతరం శ్యామిక బహుకరణ కార్యక్రమం. దీనిలో కలెక్టర్ అనంతరాము, ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఛేర్మన్ అనూరాధ, ఎమ్మీ రాజేశ్వరమ్మ, మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, వైస్‌ఛేర్మన్ నందానిబాష పాల్గొన్నారు.

హాస్టల్‌లో చాలినంత అన్నం పెట్టమని అడిగినందుకు వార్డన్ వేధించడంతో పదిహేనేళ్ల బాలిక రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నది.

చదువుకోవడానికి టెక్స్ట్ పుస్తకాలు కొనుక్కోలేని పేదరికాన్ని తట్టుకోలేక ఒక బాలిక వంటిపై కిరోసిన్ పోసుకొని అంటించుకొని దారుణంగా చనిపోయింది.

తమ తల్లిదండ్రులు తమకు పెళ్లిళ్లు చేయలేక పడే బాధ చూడలేక అనంతపురంలో ఇద్దరు అక్కాచెల్లెల్లు ఆత్మహత్య చేసుకొన్నారు. హైదరాబాద్ నగర శివార్లలో ఒక హాస్టల్ విద్యార్థిని మెదడువాపు వ్యాధికి గురైతే చికిత్స చేయడానికి డాక్టర్లు రాక నర్సు చేత జ్వరానికి మందులిప్పించి ప్రాణం మీదకు తెచ్చారు.

మహబూబ్‌నగర్ జిల్లాలోని ఒక గ్రామంలో ఆకలికి తాళలేక అన్నమో రామచంద్రా అంటూ మరణించిన ఒక వృద్ధ మహిళకు గ్రామస్థులు చందాలు దండి శవసంస్కారం చేశారు.

ఈ మధ్య పత్రికలు తెరిచి చూస్తే ఇటువంటి వార్తలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. అప్పుల బాధలో ఆత్మత్యాగం చేసే రైతన్నల విషాదాంతాలు చదివి చదివి అలవాటు పడిపోయారు ఆంధ్ర పాఠకులు; వరకట్నపు చావులు సింగిల్ కాలం కాలం వార్తల క్రిందకు ఎప్పుడో వచ్చేశాయి. అతి త్వరలో ఈ తరహా వార్తలను కూడా చదివి పత్రిక ప్రక్కన పారేయడం అలవాటు చేసుకోక తప్పేటట్లు లేదు.

ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి పుష్కర కాలం దాటింది. ముఖ్యమంత్రి

డోలేంద్ర

చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను స్వర్ణాంధ్ర ప్రదేశ్ మార్గంలో ముందుకు నడిపించడం మొదలుపెట్టి ఎనిమిదేళ్లు గడిచిపోయాయి. ఈ మధ్యలో దేశంలో కొన్ని లక్షల కోట్ల రూపాయలు పేదల అభ్యున్నతికి వెచ్చించింది కేంద్ర ప్రభుత్వం; రాష్ట్రంలోనూ ఏటా పది, పదిహేనువేల కోట్ల రూపాయలు ఈ పద్దు క్రింద ఖర్చవుతున్నాయి. ఇన్నేళ్లు పేదల అభ్యున్నతి ప్రయత్నాల ఫలితాలు ప్రజలకు అందుతున్న తీరు మాత్రం ఇదిగో ఇది!

ప్రభుత్వ హాస్టళ్లు వుండేది పేద పిల్లలకు పోషకాహారం అందించడానికి కాని పోషకత్వం సంగతి దేవుడెరుగు. పురుగులు లేకుండా కడుపు నిండేటట్లు పెట్టమని అడగడం నేరంగా పరిగణన అవుతున్నది ఈ రాష్ట్రంలో. బాలికలకు ఉచిత విద్య అనేది ప్రతి రాజకీయ పార్టీకి ఒక ఎన్నికల నినాదం. కాని చదువుకోవడానికి పుస్తకాలు లేక, కాలేజీలో ఫీజులు కట్టడానికి డబ్బు లేక చదువు మీద ప్రేమ వుండే ఆడపిల్లలు ఆత్మహత్య తప్ప వేరే గత్యంతరం లేదనుకునే దుస్థితి తాండవిస్తున్నది.

రాష్ట్రంలో ఎక్కడి అభివృద్ధి ఇది? ఎటువంటి స్వర్ణాంధ్ర ఇది? ఈ దారుణ పరిస్థితికి కారణం ఏమిటి? కారకులు ఎవరు? ఈ పాపాలకు నిష్కృతి ఏమిటి? ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా మరొక నిర్భాగ్య బాలిక ఇటువంటి కారణాలతో ప్రాణాలు తీసుకొనే దౌర్భాగ్యం దాపరించకుండా నివారించడానికి ప్రభుత్వపరంగా, సమాజపరంగా తీసుకొంటున్న చర్యలు ఏమిటి? అందుకు బాధ్యత స్వీకరించే వారెవ్వరు?

ఇవన్నీ సమాధానం దొరకని ప్రశ్నలుగానే కనిపిస్తున్నాయి. వీటన్నిటికి మౌలిక కారణం పేదరికం. పేదరికంలో మ్రగ్గే ప్రజలకు విద్యా, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించవల్సిన బాధ్యత ప్రభుత్వాలది. అందుకే మన రాజ్యాంగం సంక్షేమ ప్రభుత్వాలు అని పేర్కొన్నది. సామాజిక సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత. అందువల్లనే హాస్టళ్లు, ధర్మాస్పత్రులు, రేషన్ షాపులు వంటి వ్యవస్థను నెలకొల్పి నిర్వహిస్తున్నారు ఇంత కాలం. కాని ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. పేదలు ఉచితంగా చదువు, ఆరోగ్యం, తిండి, తిండి గింజలు, వుండడానికి ఇల్లు అడగడం నేరంగా పరిగణన అవుతున్నది. అన్నీ ప్రభుత్వమే చేయాలనుకోవడం తప్పు అని చంద్రబాబు వంటి నేతలు పదే పదే హితబోధ చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు చదువుకు పనికి రానివిగా తయారు చేసి అందరూ కార్పొరేట్ కళాశాలలకు తరలివెళ్లడం తప్పని వాతావరణం పుష్టిస్తున్నారు; ఆస్పత్రులలో యూజర్ ఛార్జీలు ప్రవేశపెట్టి పేదలకు వైద్యం అందని మానిపండుగా మారుస్తున్నారు; అపోలో, కేర్ వంటి ఆస్పత్రులను చూపించి హైదరాబాద్ మెడికల్ రాజధానిగా మారిపోయిందని గొప్పలు చెప్పుకొంటున్నారు. బియ్యం, కిరోసిన్ తప్ప రేషన్ కార్డు మీద మరే వస్తువు దొరకకుండా చేశారు.

వీటన్నిటికీ కారణం - ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ వంటి హృదయంలేని విదేశీ సంస్థల షరతులు. వారిచ్చే అప్పులకు కక్కుర్తిపడుతున్న నేతలు వారు పెట్టే నియమాలకు తలవొగ్గి పేదల కడుపు మాడుస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ దృష్టిలో సబ్సిడీ అనే పదం విషంతో సమానం. సబ్సిడీ ఇవ్వడం వల్లనే భారత్ వంటి దేశాలు వెనుకబడి పోతున్నాయని వారి వాదన. వారి కోణంలో వెనుకబాటు తనం అంటే బెంజికారు కొని తిరగలేకపోవడం; అంతర్జాతీయ విమానాశ్రయాలు నిర్మించుకోలేక పోవడం; గంటకు రెండువందల కిలోమీటర్ల స్పీడుతో వాహనాలు నడపలేని రోడ్లు వుండడం; బహుళజాతి సంస్థలు ఉత్పత్తి చేసే ఎలక్ట్రానిక్ పరికరాల కొనుగోలుకు ప్రజలలో శక్తి లేకపోవడం. అయితే సబ్సిడీ, రేషన్, సంక్షేమం వంటి కార్యక్రమాలతో భారతదేశం ఇన్ని కోట్ల మందికి ఇంత కాలం ఒకరిని దేహీ అని యాచించకుండా అన్నం పెట్టిందన్న నిజం ఇటు ఈ సంస్థలు అటు మననేతలు కూడా మర్చిపోతున్నారు.

ఈ సంస్థల మోజులో పడి వేల కోట్ల అప్పు తెచ్చి ఫ్లైఓవర్‌లు, జాతీయ రహదారులు, విమానాశ్రయాలు నిర్మించినా ఆఫ్రికన్ దేశాలలో కోట్లాది జనం ఆకలి చావులు చస్తున్న వాస్తవాన్ని కూడా వీరు తెలిసే విస్మరిస్తున్నారు.

ఒక్క నిరుపేద వర్గాలే కాదు - చిన్న పరిశ్రమలు నడుపుకొంటూ బ్రతుకు తెరువు చూసుకొనే సాధారణ తరగతి పారిశ్రామికులు; చేతికి నోటికి సరిపోయినంత మాత్రమే రాబడి వస్తున్నా అసంతృప్తి చెందకుండా తరాల తరబడి సేద్యాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతుల వంటి తరగతుల వారు కూడా ఈ విదేశీ సంస్థల ఆంక్షలకు నలిగి నాశనమయ్యే పరిస్థితి వచ్చింది. బెంగుళూరు నగరంలో ఇటీవల ఒక పత్రిక సర్వే జరిపితే - గత పదేళ్లలో ఒకే ఒక పారిశ్రామికవాడకు చెందిన రెండువేల మంది చిరు పారిశ్రామికులు ఆటో డ్రైవర్లుగా, గుమస్తాలుగా మారిపోయారని వెల్లడయ్యింది. ప్రపంచ బ్యాంక్ మాటలు విని ప్రభుత్వరంగంలోని భారీ పరిశ్రమలను మూసివేయడం, ప్రైవేట్ రంగంలోని పెద్ద పరిశ్రమలలో ఆటోమేటిక్ యంత్రాల ప్రవేశం వల్ల కొన్ని లక్షల మంది కార్మికులు వీధినపడిపోయారు. వారి జీవనోపాధిని ప్రపంచ బ్యాంక్ గద్దలు ఎగరేసుకపోయాయి.

ఈ పరిణామాల దుష్ఫలితమే ఇప్పుడు పత్రికలలో వస్తున్న ఈ విషాద వార్తలు, దుర్ఘటనలు. వీటి నివారణ ప్రభుత్వ విధానాలలో మార్పు, నేతల ఆలోచనా దృక్పథంలో పరివర్తన వస్తే తప్ప సాధ్యం కాదు. కాని ప్రజలలో చైతన్యం వస్తే అది సాధ్యం కాదు. ఆ ప్రజా చైతన్యం ఎప్పుడు వస్తుందో, ఎవరు తీసుకొని వస్తారో వేచి చూడవల్సిందే.

శ్రీధర్

చిన్నపిల్లల ప్రజా వైద్యశాల

పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్ : 2323167, 2329567

ఆహ్వానం

అందరికీ అందుబాటులో అతి తక్కువ ఫీజుతో చిన్నపిల్లలకు

ఉత్తమ వైద్య సదుపాయాలు అందించే

"శ్రీధర్ చిన్నపిల్లల ప్రజా వైద్యశాల"

ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డా॥ పి. శ్రీధర్ M.D. D.C.H. గారి నేతృత్వంలో

తేది 22-7-2003 మంగళవారం సా॥ 5-00 గంటలకు ప్రారంభం!

ప్రారంభకులు : డా॥ జె. శేషారెడ్డి

డా॥ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల, నెల్లూరు.

మీకు

మా హృదయపూర్వక

ఆహ్వానం.



డా॥ పి. శ్రీధర్ M.D., D.C.H.

డా॥ విజయకుమార్ M.D.

డా॥ నిస్సార్ అహ్మద్ M.D.

డా॥ అల్లాబక్షు D.C.H.

ఎల్లప్పుడూ చిన్నపిల్లల

వైద్య నిపుణుల సేవలు మా ప్రత్యేకత

ING Vysya BANK

CAR LOANS

Contact: MGR. PRASAD Direct Sales Associate

Cell: 98482 13088

Off: 2301953

గుజరాత్ ఘోరాలు - నేరాలు

గుజరాత్ నర మారణ కాండ జరిగి ఏడాది పూర్తయ్యింది; ఈ ఘోరదురంతాలపై యావత్ ప్రపంచం నిరసన తెలిపింది; ప్రధానమంత్రితో సహా ప్రతి జాతీయనేత ఆవేదన వ్యక్తం చేశారు; మానవ హక్కుల కమిషన్, సుప్రింకోర్టువంటి రాజ్యాంగ బద్ధ సంస్థలు తీవ్ర హెచ్చరికలు జారీ చేశాయి; కాని ఆ రాష్ట్ర బిజెపినేతలలో ఇసుమంతైనా మార్పు కన్పించడం లేదు. రాజకీయ స్వార్థం కోసం సమాజాన్ని చిద్రం చేసే దుష్టబుద్ధిని వదలుకోవడం లేదు. నరేంద్రమోడి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నిస్సిగ్గుగా, పచ్చిగా, వికృతంగా తమ మతోన్మాద చర్యలను కొనసాగిస్తున్నది.

ఆనాటి నర మేధానికి సంబంధించి గుజరాత్‌లోని వివిధ ప్రదేశాలలో 4,500 కేసుల వరకు దాఖలయ్యాయని అంచనా. అయితే అందులో మూడువేల కేసుల వరకు సరియైన సాక్ష్యాధారాలు లేవనే సాకుతో పోలీసు స్టేషన్ల స్థాయిలోనే మూసివేశారు. తతిమా కేసులలోనూ సాక్ష్యులెవరూ కోర్టుకు వచ్చి నోరు విప్పకుండా చూడడానికి బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేలు, పోలీసులు శత విధాలా ప్రయత్నిస్తున్నారు; బాధితులపైనా, సాక్ష్యులపైనా విపరీతమైన వత్తిడి తెస్తున్నారు; భయపెడుతున్నారు; దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఒకరకంగా గుజరాత్ రాష్ట్రంలో భయానక పరిస్థితి నెలకొని వుంది ఇప్పుడు; ఏడాది క్రితం నాటి నరమేధ పరిస్థితులకంటే ఎంత మాత్రం మెరుగుగా లేదది. ఆ దుస్థితికి ప్రత్యక్ష తార్కాణం - బెస్ట్ బేకరి కేసులో నిందితులందరి విడుదల. బెస్ట్ బేకరి అనేది ఒక ముస్లిం కుటుంబానికి చెందిన వ్యాపార సంస్థ. గత ఏడాది దీనిపై ఆర్ఎస్ఎస్, భజరంగదళ్‌కు చెందిన ముష్కర మూక దాడి చేసి; అందులో దాగుకొని వున్న 21మంది ముస్లింలను లోపలే పెట్టి భవనానికి నిప్పుపెట్టి, సజీవ దహనం చేశారు. చుట్టుప్రక్కల కొన్ని పదుల మంది ప్రజలు భీతావహులై చూస్తుండగా జరిపిన ఘోరమిది. చుట్టూ మూగిన ప్రజలలో ఎవరూ ముందుకు వచ్చి మంటలు ఆర్పకుండా ఆ ముష్కరులు వారిపై మండుతున్న కాగడాలు విసిరి దౌర్జన్యం చేశారు. ఈ ఘోరాతి ఘోరం నేరంపై కోర్టులో విచారణ జరిగితే - ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు వచ్చి సాక్ష్యం చెప్పలేదు. ఆ మంటలలో నుంచి తప్పించుకొని బయటకు వచ్చిన బాధితులు కూడా నోరు విప్పలేదు. దానితో కోర్టు మొత్తం నిందితులందరినీ నిర్దోషులుగా భావించి విడుదల చేసింది.

అయితే ఆ కేసులో ఒక మహిళా సాక్షి గుజరాత్ నుంచి పారిపోయి బొంబాయికి వచ్చి తాను కోర్టులో సాక్ష్యం చెప్పకుండా నివారించారని; చంపుతామని భయపెట్టారని; గుజరాత్ బయట మరెక్కడైనా ఆ కేసులో పునర్విచారణ జరిపితే తాను నిజం చెప్తానని ప్రకటించడంతో గుజరాత్‌లోని విషాదకర పరిస్థితులపై మరొకసారి యావత్ ప్రపంచం దృష్టి సారించవల్సి వస్తున్నది.

పలు పౌర సంస్థలు గుజరాత్ వెళ్లి ఆనాటి బాధితులతో మాట్లాడితే గుండె మండించే నిజాలు వెలికి వస్తున్నాయి. అహ్మదాబాద్‌లో ఆనాటి ఘోరానికి గురైన ఒక రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి కూడా ప్రాణభయంతో తనపై జరిగిన దౌర్జన్య కేసును ఉపసంహరించుకొన్నాడట. కొన్ని వేల కేసులలో సాక్ష్యులు ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. సాక్ష్యులను బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా బెదిరిస్తున్నారు. డబ్బు ఆశ చూపి లొంగదీసుకోవడం; లేకుంటే గూండాలను పంపి ఇళ్లపై దాడులు జరిపి భయపెట్టడం రివాజుగా మారింది. ఆనాడు దుర్ఘటనలో బాధితులైన ముస్లింలను గ్రామాలలోకి తిరిగి అడుగు పెట్టనివ్వడం లేదు. వారి ఇళ్లు, ఆస్తులు, పొలాలు, అంగళ్లు వారికి దక్కకుండా ఆరాచకం సృష్టిస్తున్నారు. ఎవరైనా తెగబడి గ్రామంలోకి వస్తే రౌడీలు ముట్టడిస్తున్నారు. వీటిపై పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే - ఒక్క పోలీసు కూడా వారికి మద్దతు పల్కడం లేదు. సాక్ష్యం చెప్పనని మాట ఇస్తేనే మీ ఇళ్లలో మీరు తిరిగి కాపురం చేసుకోగల్గుతారు అని నిస్సిగ్గుగా పోలీసులే తేల్చి చెప్పేస్తున్నారట.

ఎక్కడో ఆటవిక సమాజంలో జరగవల్సిన ఘోరాలు, నేరాలు గుజరాత్ వంటి అభ్యుదయ రాష్ట్రంలో జరగడం, వాటిని తతిమా దేశంలోని యావత్ ప్రజాస్వామ్య ప్రియులు కాని; రాజ్యాంగబద్ధ సంస్థలు కాని నిలువరించలేక పోవడం అత్యంత దురదృష్టకర విషయం. ఒక రాష్ట్రంలో మైనార్టీ ప్రజలను బానిసల కంటే హీనంగా చూస్తూ, అనుక్షణం ప్రాణభయంతో బ్రతికే దౌర్భాగ్య పరిస్థితులు సృష్టిస్తూ; ప్రజాస్వామ్యాన్ని పాతర పెడుతుంటే చూస్తూ వూరుకోవడం కంటే నేరం వేరొకటి వుండదు. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఆ రాష్ట్రంలో మైనార్టీ ప్రజలు తమ పౌరహక్కులు కాపాడుకొనే వాతావరణం కల్పించాలి. అందుకు అడ్డంవస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి పారేయ్యాలి. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అందుకు సిద్ధపడకపోతే రాష్ట్రపతి అయినా స్వయం నిర్ణయం తీసుకోవల్సిన అత్యవసర పరిస్థితి అది.

ఇంత ఘోరం జరుగుతున్నా చంద్రబాబు వంటి బిజెపి ప్రభుత్వ భాగస్వాములు ఉలుకు పలుకు లేకుండా కాలక్షేపం చేయడం ఎక్కడి న్యాయం. తాను లౌకికవాదినని ఏ ముఖం పెట్టుకొని చెప్పగల్గుతున్నాడాయన?

జిమ్మిర్తము

జిల్లా వార్తలు

17-7-1953

పిటీలు : 12 వెల : 0-2-0

ఆంధ్ర రాష్ట్ర ప్రత్యేకోద్యోగి

ఆంధ్ర రాష్ట్ర ప్రత్యేకోద్యోగిగా పరిపాలనానుభవం గల శ్రీ చందులాల్ త్రివేది నియమింపబడ్డారు. అక్టోబర్ 1తేది నుండి ఈయనే ఆంధ్ర రాష్ట్ర ప్రథమ గవర్నరుగా వ్యవహరించగలరు. అక్టోబరులో మంత్రి వర్గం ఏర్పడేలోగా, ఆంధ్ర రాష్ట్ర వ్యవహారాలు చూచుటకు ముగ్గురుతో గూడిన ఒక సలహా సంఘం (షాడో కేబినెట్) నియమింపబడవచ్చునని, బహుశ కాంగ్రెస్, లోక్, ప్రజా సోషలిస్టు పార్టీ ప్రతినిధులు నియమింపబడతారేమోనని రాజకీయ పరిశీలకులు వూహిస్తున్నారు.

నెల్లూరు ముచ్చట్లు

ప్రభుత్వ రుణం

మద్రాసు ప్రభుత్వం చేయనున్న 5కోట్ల ఋణములో మన జిల్లా వంతు 26లక్షలు చెల్లించవలసి యున్నది. 14తేది గాని దరిమిల్లా గాని ఈ దినం వరకు వాగ్దానములు చేసి మొత్తం 11లక్షల 30వేలు, అందుకుగా ఇప్పటి వరకు వసూలు అయిన మొత్తం 5లక్షల 89వేలు మాత్రం.

ఇందులో తిక్కవరపు రామిరెడ్డి గారు ఒక లక్ష, నన్నపురెడ్డి క్రిష్ణారెడ్డి ఒక లక్ష, జిల్లా బోర్డు ఒక లక్ష 71వేలు, ఆంధ్రా బ్యాంకు ఒక లక్ష కూడా చేరియున్నవి.

50 శాతం ఫీజు పల్లె క్రితం

జిల్లా బోర్డు

స్పెషలాఫీసరుకు పర్సనల్ అసిస్టెంట్‌గా ఆదోని రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగా వుండిన టి.కృష్ణమాచారిగారిని నియమించారు. వారు వచ్చి తే13ది చార్జి గూడ తీసుకున్నారు.

పెద్దాసపత్రి

కోవూరు నన్నపరెడ్డి కృష్ణారెడ్డి గారు పిల్లల వుపకార్థం 10పడకలు గల చిల్డ్రన్ వార్డును 6వేలతో కట్టించి యిచ్చినారు. నెల్లూరు రోటరీ క్లబ్బు మెంబర్లు రెండువేల ఖర్చుతో క్షయ రోగుల కిరణ పేషెంటు క్లినిక్‌ను నిర్మించి యిచ్చినారు. జరిమిల్లి కృష్ణారెడ్డిగారు 20వేలతో 12పడకలు గల ఒక వార్డును నిర్మించి యిచ్చుటకు వాగ్దానము చేసినారు. నిర్మాణ ప్రారంభ పనులాలు గూడ జరుగుచున్నవి. వీనికంతా పెద్ద డాక్టరు శ్రీ ఏ.గోపాలనంబియారు గారి ప్రత్యేక శ్రద్ధ కారణం. ఇది వరకు నుండి జిల్లా డాక్టర్లు ఈ కృషి చేసివుంటే యింతో అభివృద్ధి జరిగి యుండేది.

రోగుల పట్ల పెద్ద డాక్టరుగాని, చిన్న డాక్టరు కురుగంటి వెంకటరెడ్డి గాని చూపుతున్న శ్రద్ధలో వెయ్యో భాగం వార్డు బాయిలు చూపుతుంటే యింతో బాగుండును. మహిళా డాక్టర్ సీతమ్మ ఓపిక, సహనము, విసుగు లేమి మెచ్చుకోదగినది. ఇక ఆర్ఎంఓ అహర్నిశం చేస్తున్న సేవ చెప్పుటకు వీలుకానిది. ఐతే అమెరికన్ ఆస్పత్రిలో రోగులు పస్తుండగానే వారి పట్ల తక్షణ చర్య శ్రద్ధ చూపే మాదిరి యిక్కడ వుండడం లేదు. దీనికి ప్రత్యేక ఏర్పాట్లు పెద్ద డాక్టరుగారు చేస్తే అభినందిస్తాం.

వచ్చిన రోగులు 5,6 గంటలయినా అక్కడుండవలసి నట్లుంటుంది.

తరువ 10పేజీలో

గ్యాస్ ధర మళ్లీ భగ్గుమంటుందా?

ఈ యేడాది కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టే ముందు గ్యాస్ సిలిండర్ ధరను 20రూపాయలు పెంచారు. ధర పెంచి ఐదు నెలలు కాకమునుపే మళ్లీ గ్యాస్ సిలిండర్ ధర మరో 40రూపాయలు, కిరోసిన్ ధర లీటరుకు రెండు రూపాయలు పెంచాలని ఆయిల్ కంపెనీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఐఓఎల్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ వంటి ఆయిల్ కంపెనీలు ప్రస్తుతం కోట్లాది రూపాయలు ఆదాయం గడిస్తున్నాయి. ఈ కంపెనీలు గ్యాస్, కిరోసిన్ ధరలు పెంచమని ప్రభుత్వాన్ని కోరడం దారుణం. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ బ్యారల్ ధర 29డాలర్లు మాత్రమే. ఇరాక్ నుంచి మనకు కావాల్సినంత క్రూడ్ ఆయిల్ దిగుమతి అవుతున్న తరుణంలో ఈ ధరల పెంపు ఏమిటో అర్థం కావడం లేదు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై భారంపడే ఈ పెంపుదల నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలి.

నెల్లూరు జె.పోలిరెడ్డి

ఈ పద్ధతి వద్దు

పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్ బుక్ సిస్టంను తీసుకొని వస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పద్ధతిలో విద్యార్థులు పుస్తకాలు చూసి పరీక్షల్లో అడిగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. ఈ పద్ధతి

జనవాణి

చిట్టా రాయుళ్లకు బాగా ఉపయోగపడొచ్చు. కానీ కష్టపడి చదివే విద్యార్థులే అయోమయంలో పడాల్సి వస్తుంది. చదివి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు, చూసి వ్రాసే వారికి తేడా వుంటుంది. చదివే విద్యార్థులకు చూసి వ్రాయడం కష్టం. పరీక్షల్లో చిట్టాలు వ్రాయడం, ఉపాధ్యాయులకు బెదిరింపులు తగ్గితాయి తప్ప ఈ విధానం వల్ల పెద్దగా ప్రయోజనం వుండదు. ఈ పద్ధతి వల్ల విద్యార్థుల్లో నిర్లక్ష్యవైఖరి, తెలివి తక్కువతనం, సోమరితనం చోటు చేసుకోవచ్చు. ఈ విధానాన్ని ప్రభుత్వం మరొకసారి సమీక్షిస్తే బాగుంటుంది.

నెల్లూరు సోలాబానకీదేవి

గురువుకు గొప్ప గౌరవం

గతంలో గురువులకు గొప్ప గౌరవ ముండేది. రాను రాను అది తగ్గిపోయింది. దీనికి సవాలక్ష కారణాలున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో సైదాపురం మండలం తలుపూరు హైస్కూల్ హెడ్మాస్టర్‌గా పని చేసి రిటైర్ అయిన షేక్ మస్తాన్‌సాహెబ్‌ను ఆయన శిష్యులు ఏనుగు అంబారీపై పుష్ప కిరీటధారణ చేసి గ్రామంలో ఊరేగించడం గొప్ప విషయం. ఆచార్య దేవోభవ అనే అర్థ

తరువ 10వపేజీలో



నెల్లూరు సంగతులు

వణికిస్తున్న మెదడువాపు

ఈ యేడు కూడా పిల్లల పాలిట మహమ్మారైన మెదడువాపు వ్యాధి జిల్లాలో విజృంభించింది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో జిల్లా యంత్రాంగం చూపిన అలసత్వం మూలంగా ముగ్గురు చిన్నారులు అప్పటికే ప్రాణాలు కోల్పోయారు. మరో పదిమంది నెల్లూరు

చేష్టలుడిగిన అధికారులు

లోని వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మెదడువాపు వ్యాధి సోకడం మూలంగా నెల్లూరు రేబాలవారి వీధిలోని ప్రభుత్వ చిన్న పిల్లల ఆస్పత్రిలో చేరిన అల్లూరుకు చెందిన ఎ.నాగమణి, దుత్తలూరు మండలం వెంకటంపేటకు చెందిన ఎన్. సుధీష్, నెల్లూరు రూరల్ మండలం దేవరపాళెం చెందిన వై.అంకయ్య ప్రాణాలు అనంతవాయువుల్లో కలసిపోయాయి. మరో ముగ్గురు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. జ్వరం, అతిసారం వ్యాధుల బారినపడ్డ 60మంది పిల్లలతో ప్రభుత్వ చిన్న పిల్లలాస్పత్రి కిటకిటలాడుతుంటే; వివిధ ప్రైవేట్ ఆస్పత్రులలో వందల మంది పిల్లలు సీజనల్ వ్యాధులు సోకి చికిత్స పొందుతున్నారు. పట్టణ శివారు ప్రాంతాలైన వెంగళరావునగర్, మన్సూర్ నగర్, జనార్దనరెడ్డికాలనీ, పడారుపల్లి, రంగనాయకులపేట ప్రాంతాల నుంచి ఎక్కువ మంది పిల్లలు సీజనల్ వ్యాధులు సోకి ప్రభుత్వ చిన్న పిల్లలాస్పత్రికి వస్తున్నట్లు ఈ హాస్పిటల్ ఇన్‌ఛార్జి డాక్టర్ రాందాస్ చెప్పారు. ఎక్కువ మంది పిల్లలు వస్తుండడంతో ఇక్కడ

తొలవ 11వపేజీలో



ది నెల్లూరు ఆటోమోబైల్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి. వేదికపై రాపూరు ఎమ్మెల్యే రామనారాయణరెడ్డి, కౌన్సిలర్ దుల్షాద్, డాక్టర్లు అశోక్, జయచంద్ర వున్నారు.

కూపన్‌లు ఇచ్చారు - సరుకులు దాచారు

రెవిన్యూ అధికారులు పట్టణ ప్రజలు రేషన్ షాపుల్లో సరకులు తెచ్చుకోను కూపన్లు ఇచ్చారే తప్ప, షాపులకు రేషన్ మంజూరు చేయకపోవడంతో ప్రజలు తిప్పలు పడాల్సి వస్తున్నది. నెల్లూరు పట్టణంలోని 108 రేషన్ షాపుల పరిధిలోని రేషన్ కార్డులున్న వారికి గత ఏడాది డిశంబర్ నెలలో బియ్యం, కిరోసిన్‌లకు కూపన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ కారణాల వల్ల కూపన్లు తీసుకోని వెయ్యి మంది రేషన్ కార్డుదారులకు నెల తర్వాత మళ్ళీ కూపన్లు ఇచ్చారు. కూపన్లు ఇచ్చి ఆరు నెలలవుతున్నా ఇంత వరకు ఈ కూపన్లకు సరకులు మంజూరు చేయలేదు. సరకుల కోసం డీలర్ల వద్దకు వెళ్లిన ప్రజలకు వారు ఇంకా రేషన్ అలాట్ కాలేదని ఇవ్వడం లేదు. దీంతో రేషన్ షాపుల వద్ద గొడవలు నిత్యకృత్యమయ్యాయి. రెవిన్యూ కార్యాలయంలో రేషన్ షాపులకు సంబంధించి పలు గోల్‌మాల్స్ జరుగుతున్నాయి. డీలర్ పిప్పుల కేటాయింపులో నిబంధనలు పాటించక ఖాళీగా వుండిన 10, 31, 61, 76 నెంబరు షాపులను అధిక లంచం ఇచ్చిన వారికే ఇచ్చేశారు. ప్రతి నెలా సరకుల కోసం డీలర్లు డిడిలు కట్టి అలాట్‌మెంట్ క్లర్కు వద్దకు వెళ్తే మంజూరికి 150

ఇదోరకం హైటెక్ దగా

రూపాయలు తీసుకొంటున్నారట. ఇవ్వకుంటే రోజుల తరబడి తిప్పుకొంటున్నాడట. నెల్లూరు జిల్లాలో గందరగోళంగా తయారైన పౌరసరఫరాల వ్యవస్థను కొత్త జాయింట్ కలెక్టరైనా సరిదిద్దాలి.

నెల్లూరులో మద్యం రేట్లకు రెక్కలు

నెల్లూరు పట్టణంలో ఎక్సైజ్ శాఖ, మద్యం వ్యాపారులు కుమ్మక్కై మద్యం రేట్లు ఒక్కసారిగా పెంచేశారు. దీంతో మందుబాబులు గతవారం పదిరోజులుగా మద్యం షాపుల ముందు, బార్ల యజమానులతో గొడవలకు దిగుతున్నారు. గతంలో క్వార్టర్ 30రూపాయలున్న ట్రిబుల్ ఎక్స్, ఓల్డ్‌మంక్, ఓల్డ్‌క్లాస్ రమ్‌ను 40 రూపాయలు, మెక్‌డోల్డ్ బ్రాందీని 55రూపాయల నుంచి 65రూపాయలు చేసేశారు. మెక్‌డోల్డ్ విస్కీ 65రూపాయల నుంచి 75రూపాయలు, మ్యాన్‌షన్ హౌస్ రకం 70రూపాయల నుంచి 80రూపాయలు, రాయల్‌స్టాగ్ రకం తొంభై రూపాయల నుంచి వంద రూపాయలు చేసేశారు. 35రూపాయలకు బేవరేజస్ కార్పొరేషన్ సరఫరా చేసే కింగ్ ఫిషర్ బీర్‌ను ప్రభుత్వం సిఫార్సు చేసి, 46రూపాయల గరిష్ట ధర కాకుండా 55రూపాయల నుంచి అరవై రూపాయల మధ్యన అమ్ముతున్నారు. ఈగల్ బీర్ 50రూపాయలు, చీప్ లిక్కర్ క్వార్టర్ 30రూపాయలకు విక్రయిస్తున్నారు. బ్రాందీ షాపుల వారు పెంచిన రేట్లకు అనుగుణంగా తమ మామూళ్లు వసూలు

తొలవ 11వపేజీలో

మా 'మందులు' పని చేయవు

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు ఎంతో ఖరీదైన మందులను సరఫరా చేస్తున్నామని ఒకవైపు ప్రభుత్వం ఊదరగొడుతుంటే మరోవైపు నెల్లూరు పెద్దాస్పత్రిలోని డాక్టర్లు తామిచ్చే మం

సిగ్గిడిచిన పెద్దాస్పత్రి

దులు పవర్‌లేనివంటున్నారు. దీని కోసం బయట మందులు తెచ్చుకోమని కొండవీటి చాంతాడంత మందుల చీటీలు వ్రాసిస్తున్నారు. నెల్లూరు పెద్దాస్పత్రికి ఆపరేషన్లు చేయించుకోను సామాన్య, మధ్యతరగతి ప్రజలే వెళ్తారు. ఆపరేషన్ ఫిక్స్ చేసిన వారిని డాక్టర్లు పిలిచి పెద్దాస్పత్రిలో ఇచ్చే మందులు పవర్‌లేనివని ఐదు వందల నుంచి రెండు వేల రూపాయల మేర బయటకు మందులు వ్రాసిస్తున్నారు. పెద్దాస్పత్రి బయట వున్న మందుల షాపు వారితో డాక్టర్లు కుదుర్చుకున్న ఒప్పందం మూలంగా బయటకు చీటీలు వ్రాసిస్తున్నారు. ఆపరేషన్లకు అవసరమైన దారం, డెటాల్, కాటన్ కూడా బయట నుంచి తెప్పిస్తున్నారు. అన్ని మందులు కొనుక్కొని నర్సుకు చూపిస్తేనే మరుసటి రోజు ఆపరేషన్లు చేస్తున్నారు. పెద్దాస్పత్రిలో నామ్‌కే వాస్తే ఫీజులతో చేయాల్సిన ఆపరేషన్లకు ఇక్కడి డాక్టర్లు మందులు కాకుండా

తొలవ 11వపేజీలో

V.R. INSTITUTE OF POST - GRADUATE STUDIES

A.C. SUBBA REDDY BUILDINGS, NELLORE

(Approved by AICTE, New Delhi, Affiliated to S.V.University)

Ph: 0861-2336464, 2322226 (Extn: 31,32) www.vrcolleges.com

Courses Offered

A.I.C.T.E. COURSES

M.B.A., M.C.A

(ICET Admissions)

UNIVERSITY COURSES : (SVU CET Admissions)

MASTER OF FINANCIAL MANAGEMENT (MFM)

MASTER OF SCIENCE (Organic Chemistry)

MASTER OF SCIENCE (Information Systems)

MASTER OF SCIENCE (Mathematics)

MASTER OF SCIENCE (Computer Science)

Dr. C.V.S. Bhaskar, Director

Anam Vivekananda Reddy, Secretary & Correspondent

Raji ADS, Ph:2327721

పదవ తరగతి ఇన్‌స్టంట్‌లో పాసైన విద్యార్థులకు అల్-హుదా పాలిటెక్నిక్ వారి శుభవార్త!

☆ OC, BCలకు ఫీజు చెల్లింపులో ఇన్‌స్టాల్‌మెంట్ వసతి కలదు.

☆ గవర్నమెంట్ వారి పాలిటెక్నిక్ ఎంట్రన్స్ (CEEP)తో నిమిత్తం లేకుండా మేనేజ్‌మెంట్‌వారి కోటా క్రింద అడ్మిషను పొందవచ్చును.

2003-2004 విద్యా సంవత్సరమునకు క్రింద పేర్కొన్న ఇంజనీరింగ్ డిప్లమో కోర్సులలో పరిమితమైన సీట్లు కలవు. వెంటనే సంప్రదించండి.

మూడు సం॥ల డిప్లమో ఇంజనీరింగ్ కోర్సులు: 1) ఆటోమొబైల్ 2) మెకానికల్ 3) కంప్యూటర్స్ 4) ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ 5) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్

అర్హత: SSC, NOS, CEEP/Non CEEP, కంపార్ట్‌మెంట్ మరియు పదవ తరగతి తత్సమాన ఉత్తీర్ణులైన వారు అర్హులు.

ఇంటర్ ఒకేషనల్ కోర్సు (I.V.C) పాసైన వారు కూడా పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం నందు అడ్మిషన్ పొందవచ్చు.

ఫీజు: 1. OC, BCలకు రు.10,830/-లు.
2. S.C, STలకు రు. 330/-లు మాత్రమే.

వ్యాను మరియు హాస్టల్ వసతి కలదు

అడ్మిషన్లు పొందగోరువారు ఒరిజినల్ సర్టిఫికేట్లతో ప్రిన్సిపాల్ గారిని సంప్రదించగలరు.

సయ్యద్ అక్రమ్ మొహిద్దీన్, ప్రెసిడెంట్ — చల్లా అంజిరెడ్డి, జనరల్ సెక్రటరీ & కరస్పాండెంట్

ఫోన్స్: కాలేజ్: 0861-2320637, 2346554
ప్రెసిడెంట్: 0861-2325786 (R), 98850-24429 (సెల్)
కరస్పాండెంట్: 0861-2324808 (R), 94402-49834 (సెల్)

అల్-హుదా పాలిటెక్నిక్

(అన్-ఎయిడెడ్ ముస్లిం మైనార్టీ ఇన్‌స్టిట్యూషన్)

(Approved by A.I.C.T.E., NewDelhi & Govt. of A.P.) G.O.Ms.No:44. Dt: 07.02.94

బిల్డింగ్స్ పార్కురోడ్డు, చింతారెడ్డిపాళెం దగ్గర, నెల్లూరు - 2.

జిల్లా వార్తలు

వడదెబ్బ డబ్బుకు చిల్లి

ఈ యేడాది మే, జూన్ నెలల్లో కాచిన ఎండలను తట్టుకోలేక జిల్లాలో ప్రాణాలు ఓల్పోయిన ఏ ఒక్కరికి ఇంత వరకు నయాపైసా ప్రభుత్వ సహాయం అందలేదు. జిల్లా వ్యాప్తంగా ఎండలకు

పేదల ఉసురు కొట్టదా?

300మందికిపైగా వృద్ధులు, 50మంది పిల్లలు, మరో 50మంది మహిళలు ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన కుటుంబీకులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఘనంగా ప్రకటించారు. మృతి చెందిన వ్యక్తి తాలూకు బంధువులు ఎమ్మార్వోకు దరఖాస్తు చేస్తే ఏ కారణాన మృతిచెందింది గ్రామాధికారిని విచారించి సహాయానికి సిఫార్సు చేస్తారు. జిల్లా వ్యాప్తంగా 200మందికిపైగా ఇటువంటి కేసులను ఎమ్మార్వోలు సిఫార్సు చేసినా అతీగతీ లేదు. నెల్లూరు మైపాడు గేటు ప్రాంతీయుడు రసూల్ (40) మే 29తేది సైకిల్ మీద వస్తూ వడదెబ్బ తగిలి రోడ్డుమీదే ప్రాణాలు కోల్పోయాడు. రసూల్‌కు నలుగురు పిల్లలు. ప్రభుత్వ సహాయం కోసం కుటుంబ సభ్యులు ప్రతినిత్యం ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్తున్నా సమాధానం చెప్పేవారు లేరు. మొత్తం మీద ముఖ్యమంత్రి మాటలు నీటిమూటలయ్యి వడదెబ్బ బాధితులకు వట్టి చేతులు చూపెట్టున్నాయి.

ఆర్ఐఓ చేతికి లంచాల బేడీ

అనుమతి లేని జూనియర్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకొంటానంటూ, కాలేజీల ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఓ) భారీగా ముడుపులు దండుకొన్నట్లు తెలిసింది. జిల్లాలోని కాలేజీలు గతంలో తిరుపతి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి పర్యవేక్షణ పరిధిలో వుండేవి. ప్రస్తుతం వీటిని ఒంగోలు పరిధిలోనికి మార్చారు. ఇటీవల జిల్లాలో పర్యటించిన ఆర్ఐఓ అనుమతిలేని కళాశాలలు అడ్మిషన్లు జరిపి, క్లాసులు నిర్వహిస్తే పోలీసులతో దాడులు చేయించి మూయించి వేస్తామని ప్రకటించారు. పర్యటన తర్వాత అనుమతి లేకుండా నడుస్తున్న 24కళాశాలల యాజమాన్యాల వద్ద పదేసి వేల లెక్కన పుచ్చుకొని గమ్మునుండిపోయారు. ప్రైవేట్ కాలేజీలు చేస్తున్న హంగామాకు ప్రభుత్వ ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో సీట్లు భర్తీ కావడం లేదు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో అన్ని వసతులుండగా ప్రారంభించిన ప్రైవేటు కాలేజీలు గాలి, వెలుతురు లేని రేకుల షెడ్లలో నడుస్తున్నాయి. స్టడీ అవర్స్ పేరిట రాత్రి 11గంటల వరకు ఈ కాలేజీలు నిర్వహిస్తున్నారు. మరుగుదొడ్లు, లైబ్రరీ వసతులు ఈ కాలేజీల్లో లేవు. వీటిని సరిచేయాల్సిన ఆర్ఐఓ లంచాలు మెక్కి భావిపౌరుల భవిష్యత్తు బుగ్గిపాలు చేయడం దారుణం.

రూరల్ మండలం బిజెపి మైనార్టీ మోర్చా

నెల్లూరు రూరల్ మండలం బిజెపి

తొరవ 11వపేజీలో



నెల్లూరు డైకస్‌రోడ్డులోని చేపల మార్కెట్ వద్ద అపరిశుభ్రాన్ని చూసి అవాక్కైన మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మీ రాజేశ్వరమ్మ, ఛైర్మన్ అనూరాధ, కలెక్టర్ అనంతరాము.

గాంధీ ఆశ్రమంలో భూకబ్జా గాడ్సేలు

జాతిపిత మహాత్మాగాంధీ చేతుల మీదుగా ఇందుకూరుపేట మండలం పల్లెపాడులో ప్రారంభించబడ్డ గాంధీ ఆశ్రమం ప్రస్తుతం పాడు పడిపోయింది. ఆశ్రమం ఆస్తులు కూడా అన్యాక్రాంతమై పోతున్నాయి. 1921 ఫిబ్రవరి 7తేది గాంధీజీ నెల్లూరు పర్యటనకు వచ్చినప్పుడు ఈ ఆశ్రమాన్ని ప్రారంభించారు. దీని నిర్మాణానికి జాతీయ మహాసభ 10వేలు, దక్షిణాఫ్రికాకు చెందిన రుస్తుంజీ 40వేలు విరాళాలు సేకరించి పెట్టారు. మిగతా మొత్తం స్వాతంత్ర్య సమరయోధురాలు పొణకా కనకమ్మ సమకూర్చారు. 20ఎకరాల మెట్టభూమి, ఖాదీ పరిశ్రమకు అవసరమైన వనరులు ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వహణ విఫలమైతే సర్వం గుజరాత్‌లో సబర్మతీ ఆశ్రమానికి చెందాలని ట్రస్ట్ డీడ్‌లో పేర్కొన్నారు. ఆశ్రమ పాత పాలక వర్గంలో వుండిన డి.హనుమంతరావు, సి.హెచ్.వెంకట కృష్ణయ్య, తిక్కవరపు రామిరెడ్డి, సుదర్శనమ్మ, బెజవాడ గోపాలరెడ్డి, పొణకా కనకమ్మ, నెల్లూరు వెంకట్రామా నాయుడు, కాసారం సుబ్బారావు హయాంలో ఆశ్రమం ఎందరినో స్వాతంత్ర్య సమరయోధులుగా తీర్చిదిద్దింది. 1968 ప్రాంతంలో తిరుపతికి


కలెక్టర్ గారూ! కన్నెయ్యండి!!

చెందిన గ్రామ స్వరాజ్య సంస్థ ఆశ్రమ భూములను లీజుకు తీసుకొంది. అప్పటినుంచి ఆశ్రమానికి దుర్దశ దాపురించింది. పల్లిపాడు గ్రామ సర్పంచ్‌గా వుండిన సిపిఐ నాయకుడు వేదాచలం ఆశ్రమం ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఆ రోజుల్లో చాలా వరకు కృషి చేశారు. ఈ మధ్య ఆశ్రమం కొన్ని గదులను పగుల గొట్టి విలువైన టేకును అపహరించుక వెళ్లారు. ఆశ్రమాన్ని ప్రారంభించిన సమయంలో గాంధీజీ ఆవిష్కరించిన శిలా ఫలకం కూడా ధ్వంసం చేసారు. ప్రస్తుతం ఆశ్రమానికి మేనేజింగ్ ట్రస్టీగా వున్న అల్లాడి వాసుదేవన్ సర్వే నెంబర్లు 224/3, 225/3, 226లో వున్న 20ఎకరాలను సి.హెచ్.ఓబయ్య, నువ్వూరు వెంకయ్యలకు ధారాదత్తం చేశారు. వారు ఆస్తులను స్వాధీనం చేసుకొని ఫలపాయం పొందుతూ ఆశ్రమాన్ని పాడు పెట్టారు. జాతిపిత స్వహస్తాలతో ప్రారంభించిన ఈ ఆశ్రమాన్ని, దీని ఆస్తులను పరులపాలు కాకుండా చేయాల్సిన బాధ్యత జిల్లా నాయకులు, యంత్రాంగంపై లేదంటారా?

పన్నులు ఎగ్గొట్టిన ప్రజాప్రతినిధి

సామ్యానులు పన్ను చెల్లించ

తొరవ 7వపేజీలో



నెల్లూరు ముచ్చట్లు
[illegible]

గవర్నర్ రాక

రాష్ట్ర గవర్నర్ సూర్జిత్‌సింగ్ బర్నాలా ఈ రోజు (18తేది) నెల్లూరుకు వచ్చారు. ఉదయం మద్రాస్ బస్టాండ్ వద్ద గల రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్, మానసిక వికలాంగుల చికిత్సా కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడే డ్వాక్రా మహిళలను పలుకరించారు. అనంతరం నెల్లూరు మునిసిపాలిటి ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. సన్మానంతరం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆంధ్ర రాష్ట్రంతో తనకు అనుబంధం వుందన్నారు. నెల్లూరు జిల్లాను కేంద్రమంత్రి హోదాలో 1977 సందర్శించిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంపై ఆధారపడ్డ రాష్ట్రమని రెండేళ్లుగా కరవుతో ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. ఈ యేడాదైనా మంచి వర్షాలు పడాలని భగవంతుని మనఃపూర్వకంగా ప్రార్థిస్తున్నానన్నారు. రాష్ట్రం, దేశం అన్నిరంగాల్లో ప్రగతి సాధించాలని ప్రతి ఒక్కరు కోరుకోవాలన్నారు. సాయంత్రం గవర్నర్, పొదలకూరు రోడ్డులోని జక్కా సుజాతమ్మ క్యాన్సర్ నిర్ధారణ కేంద్రంలో ఆంధ్రా బ్యాంక్ విరాళంతో ఏర్పాటు చేసిన మెమోగ్రఫీ బ్రెస్ట్ క్యాన్సర్ డిటెక్షన్ పరికరాన్ని, హైదరాబాద్ గ్లోబల్ ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన 'గ్యాస్ట్రో ఇన్‌టెస్టైనల్ ఆంకాలజీ' విభాగాన్ని ప్రారంభించారు. గవర్నర్‌ను సమాచార మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ అనంతరాము, ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి, గ్లోబల్ హాస్పిటల్ ఎమ్డి డాక్టర్ రవీంద్రనాథ్ అనుసరించారు. నెల్లూరు పర్యటనలో హుషారుగా పాల్గొన్న గవర్నర్ రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

చెక్కు బుక్కు పట్టుకెళ్లిన కమీషనర్

నెల్లూరు మాజీ మునిసిపల్ కమీషనర్ సాంబశివరావు తనతోపాటు మునిసిపల్ ఆఫీసులో అతిముఖ్యమైన చెక్కు బుక్కును పట్టుకెళ్లిపోయారు. హైదరాబాద్‌లో కూర్చొని రెండున్నర కోట్ల రూపాయల మేర బ్యాంక్‌లో ఓడి తీసుకొని, కాంట్రాక్టర్ల వద్ద కమీషన్లు పుచ్చుకొని చెక్కులు వ్రాసి పారేశారట. మునిసిపల్ ఖాతాలో కమర్షియల్ ట్యాక్స్ శాఖ రెండు కోట్లు జమచేయడంతో మూడు నెలలుగా జీతాలులేని ఉద్యోగులు బ్యాంకుకు వెళ్లి విచారిస్తే ఈ విషయం బయట పడింది. ఈ వ్యవహారమై మునిసిపల్ పాలక వర్గం పెదవి విప్పడం లేదు. ఓడి తీసుకొని కాంట్రాక్టర్ల బిల్లులు వ్రాసివ్వడం మునిసిపాలిటీలో గతంలో ఎప్పుడూ జరగలేదు. కమీషనర్‌గా బాధ్యతలు తీసుకొనింది మొదలు పలు తప్పులు చేసిన సాంబశివరావే మరో తప్పు చేశారు.

ఇది ఇలా ఉండగా ఎలక్ట్రానిక్ స్ట్రీట్ లైటింగ్ టైమర్స్ సరఫరా చేసిన కంపెనీతో కాంట్రాక్ట్ కుదుర్చుకోవడంలో మునిసిపల్ ఛైర్మన్ అనురాధ మూడు లక్షలు లంచం పుచ్చుకొన్నారని మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరక్టర్ శ్రీలక్ష్మికి, మాజీ కమీషనర్ సాంబశివరావు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై పత్రికల్లో వార్తలు వచ్చి, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశాక ఈ పాపమంతా తన నెత్తిన వేశారని చెప్పారట. మరి కమీషనర్ చేసిన అవినీతి ఆరోపణకు ఛైర్‌పర్సన్ గారు ఏం సమాధానం చెబుతారో?

ఎసిబి వలలో గూడూరు మునిసిపల్ కమీషనర్

నెల్లూరు అవినీతి నిరోధక శాఖాధికారులు 16తేది గూడూరులో వల వేసి పెద్ద చేపనే పట్టారు. గూడూరు మునిసిపల్ కమీషనర్ రోశప్ప పట్టణంలో ప్రకటనల బోర్డులు ఏర్పాటు చేసుకొనేందుకు నెల్లూరుకు చెందిన జింకా నాగరాజు అనే యువకుడి నుండి 1200 రూపాయలు లంచమడిగారు. ఎఐ సుబ్బరాయుడు మధ్యవర్తిగా వుండి నాగరాజు వద్ద ఈ విషయమై గతంలో కలసినప్పుడు 500 రూపాయలు, జాతీయ రహదారిపై ఒక డాబా హోటల్‌లో ముందు పార్టీ చేయించారు. మునిసిపల్ కమీషనర్ ఎంత దిగజారకపోతే డాబా హోటల్లకు పోతాడో ప్రత్యేకంగా చెప్పబల్లేదు. పంద రూపాయలకు కూడా కమీషనర్ రోశప్ప కక్కుర్తిపడేవాడని మునిసిపల్ ఆఫీసులో ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. మొత్తం మీద మరో పెద్ద అవినీతి బొచ్చును పట్టుకొన్నందుకు ఎసిబి డిఎస్పీ చౌదరికి మా అభినందనలు.

కొత్త కమీషనర్ రామిరెడ్డి?

నెల్లూరు మునిసిపల్ కమీషనర్‌గా అనంతపురంలో పని చేస్తున్న రామిరెడ్డిని నియమించే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. కొత్త కమీషనర్ అయినా ఛైర్మన్ కొంగుపట్టుకొని, ఆమె పతిదేవుడు చెప్పులిత్తుకొని, కౌన్సిలర్ల బ్లాక్ మెయిలింగ్‌కు లొంగకుండా పనిచేయాలి. నిజాయితీ, నిఖార్సుగా పట్టణాభివృద్ధి విషయంలో కనీసం గతంలో మునిసిపల్ కమీషనర్‌గా పని చేసిన సోమిరెడ్డిని ఆదర్శంగా తీసుకొని పనిచేసినా పట్టణం బాగుపడుతుంది.

జాయింట్ కలెక్టర్‌గా లవ అగర్వాల్

కొత్త జాయింట్ కలెక్టర్‌గా లవ అగర్వాల్ 16తేది బాధ్యతలు స్వీకరిం

తరువ 7వపేజీలో

ఆస్పత్రులు

మొదటి పేజీ తరువ

స్తున్నదని చిన్న పిల్లల డాక్టర్లు కొందరు ప్రభుత్వానికి పలు మార్లు సమాచారం పంపారు. ఇదే తీరులో తతిమా జిల్లాల డాక్టర్లు సైతం సమాచారాన్ని తెలియజేసి వుండే వుంటారు. కాని ఒక్క అధికారి కూడా ఆ సమాచారం పట్ల స్పందన చూపలేదు. వైద్య ఆరోగ్యశాఖ ఇటువంటి వాటికి స్పందన చూపే సున్నిత స్థాయిని ఎప్పుడో దాటిపోయింది. ప్రపంచ బ్యాంకు షరతులలో భాగంగా ప్రభుత్వాస్పత్రులను నిర్వీర్యం చెయ్యడం పనిగా పెట్టుకొన్న రాష్ట్ర ప్రభుత్వంలో భాగమే కదా ఆరోగ్యశాఖ? దాదాపు ఐదు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ఏ ప్రభుత్వాస్పత్రికి కూడా ప్రభుత్వం చాలినన్ని మందులు పంపడం లేదు; ఎక్స్‌రే, స్కానింగ్ వంటి పరికరాలతోపాటు రక్త పరీక్షలు జరిపే ఉపకరణాలు కూడా ఇవ్వడం లేదు. నిపుణులైన డాక్టర్లు ఒకరొకరుగా ఉద్యోగాలు వదలి వెళ్లిపోతుంటే పట్టించుకోలేదు; గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక ఆస్పత్రుల సంగతి చెప్పనే పనిలేదు. డాక్టర్లను కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించడం అలవాటు చేసుకొన్నది ప్రభుత్వం. జీతాల మొత్తం తగ్గించుకోవడం వేసిన పిసినారి ఎత్తు ఇది. దానితోవారిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అదుపు లేకుండా పోయింది. తమ ఇష్టం వచ్చినట్లు రావడం, ఇష్టం లేకుంటే నెలల తరబడి కూడా ఆటు వైపు మొఖం తిప్పి చూపకపోవడం ఈ డాక్టర్ల పద్ధతి. ఒకవేళ వారు ఓపిక, తీరిక చేసుకొని ఆస్పత్రులకు వెళ్లినా అక్కడ వసతులు శూన్యం. నాడిని చేతితో పట్టుకొని చూసి వ్యాధులు నయం చేయడానికి వారేమి మంత్రగాళ్లు కాదు కదా? ఆస్పత్రులలో మందులు, పరికరాలు లేకుండా వారు చేయదగినది ఏముంది. మరొక ప్రక్క గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలు అందించవల్సిన ఎఎన్‌ఎం వంటి ఉద్యోగులను కూడా నిర్లక్ష్యం చేసింది ప్రభుత్వం. కొన్నివేల పోస్టులు ఖాళీగా పడివున్నాయి. వున్న వారు పని చేస్తున్నారా లేదా అని చూసే వారు లేరు. దానితో ఆరోగ్య శాఖకు గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. ప్రజలకు ప్రభుత్వాస్పత్రులతో మమేకత తొలగిపోయింది. ఎంతో ముందుచూపుతో బ్రిటిష్ కాలంలోనే ప్రవేశపెట్టిన వ్యవస్థ - ఈ ఆరోగ్య కార్యకర్తలు.

కరణాలు, మునసబుల వ్యవస్థ తొలగించిన తర్వాత రెవిన్యూ రికార్డులు ఎట్లా ధ్వంసం అయిపోయాయో, ధర్మాస్పత్రుల నిర్వీర్యత వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలు అంతే దారుణంగా చిందరవందర అయిపొయ్యాయి. ప్రైవేట్ డాక్టర్లకు ధనార్జన పట్ల తప్ప సామాజిక బాధ్యత పట్ల మన్నన లేదు. సరియైన నిపుణతలేని డాక్టర్ల చేతిలోపడి ఎందరో రోగులు తమ ఆరోగ్యాలు నాశనం చేసుకొంటున్నారు.

వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆరోగ్య ఎమర్జెన్సీ ప్రకటించాడు ముఖ్యమంత్రి. ఆయన ఎంతటి గంభీర ప్రకటనలు చేసినా ప్రచార ఆడంబరం తప్ప ప్రయోజనం కన్పించడం లేదు; కన్పించే అవకాశం కూడా లేదు. ఆరోగ్య శాఖ దగ్గర డబ్బెక్కడిది - దోమల నివారణకు, మందులు కొనడానికి; సిబ్బంది ఎక్కడ వున్నారు. గ్రామాలకు పరిగెత్తుకొని వెళ్లి బావులు, చెరువులలో మందు చల్లడానికి? అధికారులకు సమాచారం ఎక్కడి నుంచి వస్తుంది - ఏ గ్రామంలో పరిస్థితి తీవ్రంగా వుందో? ఈ లోపాన్ని కప్పిపెట్టడానికి సర్పంచ్‌లపై విరుచుక పడుతున్నాడు ముఖ్యమంత్రి. సర్పంచ్ స్థాయిలో గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపర్చడం సాధ్యమా? అందుకు వారికి వున్న శిక్షణ, వనరులు ఏమిటి? వూరికి ఐదువేల రూపాయల నిధి ఏ మూలకు సరిపోతుంది. ఒక్కొక్క గ్రామంలో పది నుంచి పదిహేను వరకు కాలనీలు, పేటలు, వాడలు, సంఘాలు వుంటాయి. కొన్ని మైళ్ల పర్యంతం విస్తరించిపోయాయి గ్రామాలు. తొంభై శాతం గ్రామాలలో డ్రైనేజి వ్యవస్థ లేదు. సైడు కాల్వలు కట్టి వుండినా పూడిక తీసే దిక్కు వుండదు. ప్రతి ఇంటి ముందు ఒక మురుగు గుంట తప్పనిసరి. వాటన్నింటిని రాత్రికి రాత్రి శుభ్రపరిచి తళ తళామెరిసేటట్లు చేయాలంటే ఎవరి తరం? అంత సులభంగా పారిశుధ్యం మెరుగుపడే పనైతే వేలాది మంది వుద్యోగులు, వందలాది మంది అధికారులు వుండే నగరాలు, పట్టణాల్లో ఆ సమస్య ఎందుకు వుంది? సాక్షాత్తు ముఖ్యమంత్రి వారానికొకసారి వీధులలో తిరిగి తీవ్ర హెచ్చరికలు చేసే హైదరాబాద్ నగరంలో మురుగు కాల్వలు ఎందుకు పొంగి ప్రవహిస్తున్నాయి? గ్రామంలో పారిశుధ్యం సరిలేదని సర్పంచ్‌ను సస్పెండ్ చేసే పనైతే రాజధాని నగరాన్ని కూడా శుభ్రపరచలేని ముఖ్యమంత్రిని ఎవరు బర్తరఫ్ చెయ్యాలి? ఇవన్నీ కంటి తుడుపు చర్యలు మాత్రమే. ఆ సంగతి చంద్రబాబుకు కూడా తెలుసు. అయితే ఏదో ఒకటి చెయ్యకుంటే ప్రజలలో తాను అప్రతిష్టపాలవుతాడు. విషజ్వరాలకు జనం చస్తున్నా పట్టించుకోలేదని శాపనార్థాలకు గురవుతాడు. ఇటువంటి ప్రచారాలు, ప్రకటనలు చేస్తే పాపం చంద్రబాబు తాను చేయదగినదల్లా చేస్తున్నాడు అనే అభిప్రాయం ఏర్పడుతుంది. ఆయనకు కావలసింది అది మాత్రమే.

జీవప్రదాతకు సజలనయన ప్రణామం!




పదేళ్లు గడిచిపోయాయి - జమీన్‌రైతు జీవప్రదాత నెల్లూరు శ్రీరామమూర్తి గారు నిర్జీవులై! ఈ పదేళ్లు పది యుగాలుగా కన్పిస్తున్నాయి. తుది శ్వాస విడిచే వరకు పత్రికా సంపాదకత్వమే తన ప్రాణంగా భావించి, పత్రిక భవిష్యత్తు కోసం జీవితం పణంగా పెట్టిన ఆయన ఎడబాటు - ఎన్నేళ్లు గడిచినా దుర్భరంగానే కన్పిస్తున్నది. పదవ వర్ధంతి సందర్భంగా సజలనయనాలతో ఆయన్ను స్మరించుకొంటున్నాము: ప్రణమిల్లుతున్నాము.

- జమీన్‌రైతు కుటుంబం

వధువు కావలెను

37సం॥, భరద్వాజ, ఎత్తు 5'7", డిగ్రీ, స్వంత వ్యాపారం కల్గిన అందమైన మధ్వ బ్రాహ్మణ వరునికి ఉద్యోగం చేయుచున్న వధువు కావలెను. శాఖాపట్టింపు లేదు.

-: వివరములకు :-
S.V.S. Marriage Links
Balaji Nagar, Nellore - 2
ఫోన్: 2316351 2335207








శుభాకాంక్షలు

మా మిత్రుడు

శ్రీ వెంగల్‌రెడ్డి దామోదర్‌రెడ్డి

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నుకోబడిన శుభసందర్భంగా వారికి మా శుభాకాంక్షలు

వేణుంబాక సుధాకర్‌రెడ్డి మాజీ కౌన్సిలర్,
గుండవరపు వెంకురెడ్డి మాజీ సర్పంచ్
పలుకూరు జయప్రకాష్‌రావు

శ్రీ వెంగల్‌రెడ్డి దామోదర్‌రెడ్డి
[illegible]

Shanti Ads: 5631222

హెచ్చరిక నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింట్స్ నెల్లూరు వాస్తవ్యులు అయిన కలవకూరు దయాకర్‌రెడ్డి, కలవకూరు సూరిశేఖరరెడ్డి మరియు కలవకూరు మహీధర్‌రెడ్డి అనువారలు ఈ షెడ్యూలు దాఖలా పొలమునకు పూర్తి హక్కు అనుభవము కలిగివున్నారు. నెల్లూరు అత్తితోట అగ్రహారం కాపురస్తురాలు వేదగిరి సుబ్బరత్నమ్మ భర్త లేట్ సుబ్బారావు మరియు ఆమె దత్త కుమారుడు అని చెప్పబడే వేదగిరి సురేష్‌కుమార్ అనువారలు ఈ షెడ్యూలు దాఖలా ఆస్థి తమదిగా నమ్మజూపి ఇతరులకు పరాధీనములు చేయుచున్నారని తెలియవచ్చినది. సదరు సుబ్బరత్నమ్మకు ఈ షెడ్యూలు దాఖల ఆస్థిపై అనుభవము లేదని నెల్లూరు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారు కోర్టులో I.A.No.1587/02, O.S.No.1275/02లో తీర్మానం చేసియున్నారు. నా క్లయింట్స్‌కు తప్ప ఈ షెడ్యూలు దాఖలా ఆస్థిపై ఇతరులకు ఎలాంటి హక్కు అనుభవం లేదు. ఈ షెడ్యూలు దాఖలా ఆస్థి ఇతరులు అమ్మజూపిన మరియు కొనచూపిన నా క్లయింట్స్ తీసుకొనబోవు క్రిమినల్ & సివిల్ చర్యలకు బాధ్యులగుదురు.

షెడ్యూలు: నెల్లూరు సబ్‌రి॥, నెల్లూరు బిట్-II, సర్వే నెంబరు 1189, 1190, 1191, 1192లలోని అనుభవ విస్తీర్ణము - 8ఎకరాల 25సెంట్లు. హద్దులు: తూర్పు: అగ్రికల్చరల్ రీసర్చ్ సెంటర్, పడమర: పెద్ద డైవర్షన్ రోడ్, ఉత్తరం: 1.దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, 2.షేక్ ఖాసిమ్‌సాహెబ్, దక్షిణం: పొదలకూరు కాలువ.

ఇట్లు: వేనుబాక గంగాధర్‌రెడ్డి, అడ్వకేట్, రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు. Ph 2334700

పిసిసి కర్తవ్యం

మొదటి పేజీ తరువాయి

ప్రజలు కూడా కాంగ్రెస్‌కు ప్రతినిధిగా రాజశేఖరరెడ్డిని మాత్రం ముందు నిలబెట్టడం ఎవరికీ నచ్చడం లేదు. పత్రికలలో బొమ్మలు వేసినా, కార్టూన్లు గీసినా రాజశేఖరరెడ్డిని ఒక ప్రక్క, చంద్రబాబును మరొక ప్రక్క చూపిస్తున్నాయి. తన అంతస్తు ఇంత పెరిగినప్పుడు అందుకు తగినట్లుగా వ్యవహరించడం రాజశేఖర రెడ్డి గారి ధర్మం. కాని ఆయన ఇప్పటికీ తన పాత పద్ధతులను మార్చుకోవడం, అందరితో కల్సి మెలగడం నేర్చుకోలేక పోతున్నారు. రాయలసీమ రాజకీయ వాదులలో ఫ్యాక్షన్ సంస్కృతి అంతర్లీనంగా వుంటుంది. తమ అనుచరులు మరొకరి దగ్గరికి వెళ్తే సహించలేరు; మరొకరి అనుచరులు తమ దగ్గరకు వస్తే నమ్మలేరు. ఈ ప్రవృత్తి రాజశేఖర రెడ్డిలో కూడా బలంగా నాటుకుని వుండడం స్పష్టంగా కన్పించే విషయం. ఆ ధోరణి ఆయనను పార్టీలో ఏకాకిని చేస్తున్నది. తనతో సమ స్థాయి కల్గిన నేతలెవ్వరితోనూ సత్సంబంధాలు నెరపలేని స్థితిని కల్పిస్తున్నది. దానితో చీమంత తప్పు దొరికితే దానిని భూతద్దంలో కొండంతగా చూపించి రాజశేఖర రెడ్డి ప్రతిష్టను భంగపరచడానికి అందరూ కృషి చేస్తున్నారు. ఆయనైనా అటువంటి తప్పులు చేయకుండా నిగ్రహం వహించగల్గితే కొంతలో కొంత మేలు జరిగేది. కాని ఆయనలో ఆ పరిణతి రావడం లేదు. అరవై రోజులపాటు కాళ్లరిగేట్లు తిరిగి శ్రమపడిన రాజశేఖరరెడ్డి గారు చిత్తూరు ఎమ్మెల్యే సి.కె.బాబు ఒక హత్యా నేరంలో ఇరుక్కొంటే అది రాజకీయ కక్షతో పెట్టిన తప్పుడు కేసు అని ప్రకటించి కాంగ్రెస్ కార్యకర్తలలో కూడా అభిమానం పొగొట్టుకున్నాడు. సిమ్లా సదస్సులో ఆయన చేసిన ప్రసంగం సైతం ఇదే తీరులో రాష్ట్ర కాంగ్రెస్‌నేతలను ఏకం చేస్తున్నది. రేపటి అసెంబ్లీ ఎన్నికల టిక్కెట్ల పంపకం తనకు అప్పచెప్పాలన్నట్లుగా మాట్లాడి లేనిపోని శత్రుత్వం కొని తెచ్చుకున్నారాయన.

ప్రజలలో పార్టీ పట్ల సానుకూలత వ్యక్తం అవుతున్నప్పుడు దానిని ఓట్లుగా మలచుకోవడం పార్టీ నేతల బాధ్యత. అంతే తప్ప కాంగ్రెస్‌నేతలు ఎంత మాత్రం మారలేదు; వారికి మళ్లీ అవకాశం ఇస్తే మళ్లీ పాత పద్ధతులే పునరావృతం అవుతాయి అన్న సందేశం ప్రజలకు ఇస్తే జరిగేది ఏమిటో వూహించుకోవచ్చు. తమ చర్యలు ప్రసంగాలు, పోకడల ద్వారా పార్టీని పాతర పెట్టదల్చినట్లున్నారు పిసిసి పెద్దలు. రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ అభిమానికి హృదయవేదన కల్గిస్తున్న విషాదకర పరిస్థితి ఇది.

గాడ్సేలు

5వ పేజీ తరువాయి

కుంటే నానా హంగామా చేసే కావలి మునిసిపల్ యంత్రాంగం భారీగా పన్ను బకాయిపడ్డ ప్రజాప్రతినిధిని వెనకేసుకొని రావడం విచిత్ర మనిపిస్తుంది. కావలి మునిసిపల్ మార్కెట్‌లో పన్ను బకాయిలు పదిలక్షలకుపైగా వున్నాయి. వీటిలో అగ్రతాంబూలం కావలి మండలాధ్యక్షుడు పూర్ణచంద్రరావుది. తర్వాతి స్థానం పాడర్తి సుబ్రహ్మణ్యంది. కాని వీరి బాకాయి వివరాలను ఇటీవల జరిగిన మునిసిపల్ సమావేశంలో వివరించలేదు.

పిసిసి కర్తవ్యం

మొదటి పేజీ తరువాయి

మిగతా వారిపై కేసులు పెట్టిన అధికారులు వీరి నుంచి పన్ను బకాయిలు పోవడంలోని ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. అన్ని రకాలుగా రావల్సిన పన్నులు వసూలు చేసుకొంటే కావలి మునిసిపాలిటీ ఆర్థికంగా కోలుకొంటుంది. కాని ఆ వైపుగా ఆలోచించే అధికారులు, నాయకులు లేకుండా పోయారు.

18లక్షలు కొట్టేసిన ఎమ్మార్పీ

పెళ్లకూరు మండలంలో విద్యాశాఖలో మండల రిసోర్స్ పర్సన్‌గా పని చేసే ఉపాధ్యాయుడు, మండల ఉపాధ్యాయులకు చెందిన పిఎఫ్, ఇన్సూరెన్స్ పద్దుల్లోని 18లక్షలు కాజేశాడు. మండలంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన జీతాల్లోని 18లక్షల రూపాయలను ప్రావిడెంట్ ఫండ్, ఎల్ఐసి ఖాతాల్లో జమ చేయమని ఎంఇఓ, ఎమ్మార్పీని పురమాయించారు. ఈ మొత్తాలను ఎమ్మార్పీ దర్జాగా పట్టుకెళ్లి రొయ్యల గుంటలు త్రవ్వుకొన్నాడు. ముందు ఈ విషయం బయటకు పొక్కలేదు. రెండు నెలల క్రితం రిటైర్ అయిన ఎంఇఓకు పెన్షన్, పిఎఫ్‌ను ప్రభుత్వం ఆపివేసింది. ఉపాధ్యాయుల పిఎఫ్, ఎల్ఐసిల గూర్చి అడిగింది. ఎంఇఓ ఈ విషయమై ఎమ్మార్పీని అడగడంతో తనకేమీ తెలియదంటున్నాడట. మనిషిని నమ్మి పెళ్లకూరు ఎంఇఓ భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది.

తుమ్మగుంటలో ఉత్సవాలు

తుమ్మగుంటలో వెలసిన అయ్యప్ప స్వామి దేవస్థానంలో 20తేది చండియాగ వుద్వాసన పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుంది. 24తేది పాతాళ నాగేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పాలాభిషేకం, 26తేది శనిత్రయోదశినాడు శనేశ్వరస్వామికి తైలాభిషేకం, అయ్యప్పకు ప్రత్యేక పూజ జరుగుతుంది.

నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తరువాయి

చారు. మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తూ బదలీపై నెల్లూరుకు వచ్చారు. 1996 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన అగర్వాల్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివారు. సబ్ కలెక్టర్‌గా కృష్ణా జిల్లాతో పాటు భద్రాచలంలో కూడా పనిచేశారు. మెదక్ డిపిఎపి ప్రాజెక్ట్ డైరక్టర్‌గా కూడా పనిచేశారు. పాత జెసి రావత్ ఆవాహన, విసర్జన లేని అధికారి. ఆయనను ఆదర్శంగా తీసుకోకుండా అగర్వాల్ కాస్త ఉత్సాహంగా పనిచేస్తే బాగుంటుంది.

శ్రీధర్ చిన్నపిల్లల ప్రజావైద్యశాల

మంచి హస్తవాసిగల చిన్నపిల్లల డాక్టర్ పి.శ్రీధర్ నెల్లూరు పొగతోటలో చిన్న పిల్లల ప్రజావైద్యశాలను ప్రత్యేకంగా 22తేది ప్రారంభిస్తున్నారు. ఈ వైద్యశాలలో అతి తక్కువ ఫీజుతో చిన్న పిల్లలకు ఉత్తమ వైద్యసదుపాయాలు అందుబాటులో వెడతానంటున్నాడు. డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల నిర్వాహకుడు డాక్టర్ జి.శేషారెడ్డి దీన్ని ప్రారంభిస్తారు.


బస్సు, స్కూల్ వ్యాన్‌కు కరెంట్ షాక్

కొడవలూరు మండలం పెమ్మారెడ్డి పాళెం సమీపంలో గురువారం రాత్రి కొత్త వంగల్లు నుండి, నెల్లూరుకు వెళ్లే ఆర్టీసి బస్సుకు, స్కూల్ పిల్లలను తీసుకెళ్లే జీపుకు విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు మృతి చెందగా ఏడు మంది తీవ్రంగా గాయపడ్డారు. ఎదురుగా వస్తున్న జీపుకు సైడ్ ఇవ్వబోయిన ఆర్టీసి బస్సుకు రోడ్డు పక్కనే వున్న 11కెవి విద్యుత్ తీగలు తగలటంతో బస్సులో వున్న 40మంది, జీపులో పిల్లలకు కరెంట్ షాక్ తగిలి ప్రాణాలు కాపాడుకొనేందుకు ఆర్తనాదాలు చేస్తూ కిందకు దూకారు. ఈ ప్రమాదంలో కొత్తవంగల్లుకు చెందిన స్వర్ణా రవి (34), ఉదయగిరి మండలంలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కాకర్లమూడి సునీల్ (28) అక్కడికక్కడే మృతి చెందారు. కొడవలూరు మండలం మిక్కిలింపేట రామాపురంకు చెందిన సురేష్ (5), సిరజ్(6), రాజుపాళెంకు చెందిన డి.రమణయ్య (50) తిరుపతికి చెందిన మస్తానయ్య (40), కలువాయికి చెందిన ఎం. శ్రీనివాసులులతో మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. గతంలో కూడా ఒక బస్సుకు ఇదే ప్రాంతంలో విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం తృటిలో తప్పింది. ఒక గడ్డి లారీకి విద్యుత్ తీగలు తగిలి దగ్ధమైంది. ఈ విషయమై గ్రామస్తులు పలుమార్లు విద్యుత్ శాఖాధికారులకు ఫిర్యాదు చేసినప్పటించుకొన్న పాపాన పోలేదు.



నెల్లూరు వాగుగోటలో టేర్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ పెద్ది శేషారెడ్డి, ప్రక్కన డాక్టర్లు సిడిరెడ్డి, ఆలూరు స్వరూపీకుమార్‌రెడ్డి వున్నారు.

సంస్మరణ



మా తండ్రి

పోతిరెడ్డి సుబ్బారెడ్డి గారు

మీరు మా నుంచి భౌతికంగానే దూరమయ్యారు
మీరు లేని లోటు ఎప్పటికీ తీరనిది
మరవాలన్నా మరపురాని మీ జ్ఞాపకాలతో
నిత్యం మా హృదయాలు బరువెక్కుతుంటాయి

సుదూర తీరాల కేగిన మీరు, మీ చల్లని చూపులు
మాపై నిత్యం ప్రసరింపజేయండి
అనుక్షణం దేవునిలా మాకు అండగా వుండండి
మీ ఆశయాలు, ఆశీస్సులతో సాగుతాం మున్ముందుకు

16.7.2003తేది **పంచమి వర్ధంతి** సందర్భంలో వారిని సంస్మరించుకుంటూ
వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...

అశ్రునయనాలతో

పోతిరెడ్డి శ్యామసుందరరెడ్డి - పోతిరెడ్డి వినీల్‌కుమార్‌రెడ్డి

తల్లి: **రుక్మిణమ్మ** భార్య: **శారద** అత్త: **తిరుమూరు కృష్ణవేణమ్మ**

బావమరుదులు: **టి.ఎల్.ప్రసాద్‌రెడ్డి... జయశ్రీ** (USA)
టి.వరదారెడ్డి... మల్లీశ్వరి (USA) **టి.కృష్ణారెడ్డి**

తోడల్లుళ్లు: **శ్రీమతి & శ్రీ రమణారెడ్డి, శ్రీమతి & శ్రీ సిద్ధారెడ్డి**

తోడల్లుడి కుమార్తెలు... అల్లుళ్లు

సుధామాధురి... వెంకటకృష్ణారెడ్డి K. (USA), **మౌనిజ... శ్రీధర్‌రెడ్డి M.** (USA)
నలుబోలు శ్రీధర్‌రెడ్డి... జ్యోతి (కెనడా), **S. వెంకటేష్‌రెడ్డి... శాలిని, S. శ్రీనివాసరెడ్డి... కస్తూరి**

కిళ్లీ మానడం మంచిది

కె.సాయికుమార్ కావలి

* నాకు 40ఏళ్లు. గత పదేళ్లుగా కిళ్లీలు నములుతున్నాను. కుడి దవడ బుగ్గ దగ్గర ఇటీవల మంటగా వుంది. తెల్లని మచ్చ కూడా వుంది. కొంత మంది మిత్రులు క్యాన్సర్ అంటు న్నారు. సలహా చెప్పండి?

మీ బుగ్గపై వచ్చిన మచ్చ లూకోప్లేకియా అనే తెల్లని మచ్చ కాని లేక ఓరల్ సబ్‌మ్యూకస్ ఫైబ్రోసిల్ వ్యాధి కాని కావచ్చు. ఈ వ్యాధులు సాధార ణంగా కిళ్లీలు, లేకుంటే సున్నం పూసిన తమలపాకులు ఎక్కువగా తింటే వస్తాయి. ఈ రుగ్మతలతో బాధపడేవారు కారంగా వుండే కూరలు తినడం వల్ల నోరు నొప్పి తోపాటు, నోరు పూర్తిగా తెరవలేరు. ఈ వ్యాధి కొన్నిసార్లు క్యాన్స ర్‌గా మారే అవకాశముంది. కిళ్లీలు వెం టనే మానివేసి, దంతవైద్యుని సంప్ర దించి మచ్చ వచ్చిన ప్రాంతాన్ని పరీక్ష చేయించి వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స మొదలు పెట్టించడం మంచిది.



డా॥ డి.నారాయణరెడ్డి M.D.S.,(Osm)
డెంటల్ ప్రోస్థటిక్ & ఇంప్లాంట్ స్పెషలిస్టు
డిఎన్ఆర్ అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్
పొగతోట, నెల్లూరు. ఫోన్: 2301346

ఎం.జోసఫ్ బుచ్చి

* నాకు 60ఏళ్లు. పైదవడ, క్రింది దవడ దంతాలు బాగా అరిగి పోయాయి. వీటిలో క్రింది దవడ ముందు భాగానగల దంతాలు బాగా నొప్పి చేస్తున్నాయి. ఈ పంటి చిగురు నుంచే చీము కారుతుంది. నా సమస్యలకు పళ్లు తొలగించ కుండా చికిత్సా మార్గం వుందా?

మీకు పళ్లమీద వుండే ఎనామిల్ పూర్తిగా అరిగి పోవడంవల్ల చల్లని లేక వేడి పానీయాలు సేవించినప్పుడు నొప్పి కలుగుతుంది. దంతాల పైభాగం ఈ వయస్సులో అరిగిపోవడం సహజమే. మీకు క్రింది దవడ పళ్ల లోపలి పొర డెంటిన్ పూర్తిగా అరిగి పోవడంవల్ల పంటి లోపలి భాగాన గల రక్తనాళాలకు సూక్ష్మక్రిముల ద్వారా చీముపట్టింది. రూట్‌కెనాల్ చికిత్స ద్వారా చీముపట్టిన దంతాలను సరిచేసి నొప్పిలేకుండా చేయవచ్చు. పూర్తిగా అరిగిపోయిన దవడ దంతాలకు సిరామిక్ తొడుగులు అమర్చడం వల్ల మిగిలిన దంతాలు అరిగి పోకుండా కాపాడవచ్చు.

పి.మహాలక్ష్మమ్మ కావలి

* నాకు చిగురు నుంచి రక్తం, చీము వస్తూంది. దీనికి తోడు నోట్లో దుర్వాసన. పరిష్కారమేమిటి?

చిగుళ్ల మీద గారవల్లే ఈ సమస్య లొచ్చాయి. రక్తం, చీమురాకుండా చిగుళ్ల సర్జరీ చేయించుకోవడం ఉత్తమం.

స్మోకింగ్‌తో కంటి వ్యాధులు

ఎం.సుబ్బారావు తెట్టు

* పొగతాగడం వల్ల కంటికి ఏమైనా జబ్బులొస్తాయా?

పొగతాగే వారిలో పూర్తిగా గానీ పాక్షికంగా గాని అంధత్వం సంప్రాప్తి స్తుంది. దీర్ఘకాలంగా పొగతాగే వారిలో పొగాకులో వుండే నికోటిన్ వల్ల కంటి నరం దెబ్బతిని చూపు మసకబారుతుంది.



డా॥ పి.ఎల్.రావు
M.S., F.R.SM.,
కంటివైద్య నిపుణులు
మోడరన్ 'ఐ' హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్, పొగతోట
నెల్లూరు. ఫోన్: 2324868, 2306015

అంతేకాకుండా పొగతాగే వారిలో ఎరుపు, ఆకుపచ్చ రంగులకు వ్యత్యాసం తెలియదు. ఇది దైనందిన జీవితంలో చాలా ప్రమాదకరం.

ఎం.శిరిష నెల్లూరు

* మా పాపకు పుట్టినప్పటి నుండి కంటిలో నీరు కారడం, పుసులు కట్టడం జరుగుతోంది. మందులు వాడితే తగ్గి మళ్లీ వస్తూంది?

మీరు చెప్పినట్లుగా కంటిలో నీరు కారడం, పుసులు కట్టడం - చిన్న పిల్లలో చాలా మందిలో వుంటుంది. కంటిలోని Nasolacrimal Dvct అనే నాళం (కంటికి, ముక్కు మధ్య వుండే పైపు లాంటిది) చిన్న పిల్లలలో Block అవ్వడం ఇతర వేరే ఇన్‌ఫెక్ష న్‌ల వల్ల వస్తుంటుంది. కంటిలో వుండే నీటికి నాసోలాక్రిమల్ అనే ద్వారం ముక్కు వెనుక భాగం డ్రెయిన్ అవు తుంది. ఈ నాళం బ్లాక్ అయిపోయి నప్పుడు కంటిలోని నీరు బయటి నుంచి కారుతుంది. దీనినే కంజనిటల్ డాక్రి యోసిస్టైటిస్ అంటారు. ఈ వ్యాధిలో మొదట నీరు కారుతూ తర్వాత గడ్డ గడ్డలుగా పుసులు కట్టడం జరుగుతుంది. ఇది ముదిరిన కంటి కొలికి భాగంలో చమట పుండులాగా వస్తుంటాయి. నీరు ఎక్కువగా కారడం గమనించి నప్పటి నుంచి లాక్రిమల్ మసాజ్ మొదలు పెట్టాలి. ఎంత సత్వరంగా కంటి డాక్ట రును సంప్రదిస్తే అంత మంచిది.

టి.వెంకటరెడ్డి నెల్లూరు

* ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల నా కంటి నరం దెబ్బతిందని కంటి డాక్టర్ పరీక్షించి చెప్పారు. ఇది ఎంత వరకు నిజం?

ఆల్కహాల్‌లో ఇథనాల్ అనే రసా యనం వుంటుంది. ఇది ప్రధానంగా మెదడు మీద, నాడుల మీద ప్రభావం చూపిస్తుంది. ఆల్కహాల్ వల్ల నాడీ పొరలో వుండే నాడీకణాలు మరణి స్తాయి. దీని మూలంగా అంధత్వం వచ్చే అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

ఫోటోలు - దిక్కులు

పిడికం ఉదయభారతి గుత్తి

* చనిపోయినవారి ఫోటోలు దక్షిణం చూడాలన్నారు? అలా చూడకపోతే దోషమా?

చనిపోయినవారిలో ఆయుష్షు తీరనివారు 'శక్తు' లవుతారు- వీరు దక్షిణం యమస్థానాన్ని చూస్తే వీరి శక్తి నిర్వీర్యమవుతుంది. లేకపోతే వంశం నశిస్తుంది.

డి.జనార్ధన్ ఆత్మకూరు

* పాతకాలంనాటి 'దర్గా' ఎదురుగా మా యిల్లుంది. దర్గా వల్ల ఏదైనా అనర్థాలు జరుగుతాయా?

మీరు దిక్కులు రాయలేదు. దర్గా గేటును తప్పించి మీరు గేటు పెట్టుకోండి సరిపోతుంది.

గృహవాస్తు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 2338159

దీపాల వెంకటేశ్వర్లు పెనుగొండ

* బజార్లో బంకు పెట్టాను ఆగ్నేయం, దక్షిణ నైరుతి వీధిపోట్లు తగులుతు న్నాయి. వ్యాపారంలేదు. ఆత్మ హత్యే శరణ్యం!

మీరు తొందరపడవద్దు. దక్షిణ నైరుతి నుంచి కొట్టు జరపండి. అప్పుడు దక్షిణ ఆగ్నేయంలో మీకొట్టు . ఉం టుంది. దక్షిణ ఆగ్నేయం వీధిచూపు- మంచిది. మీ వ్యాపారం పెరుగుతుంది.

తులసి మహాలక్ష్మి తడ

* మా యింటికి నైరుతిలో, ఆగ్నే యంలో పైపులైను గుంటలున్నాయి - అప్పటి నుంచి మావారి ఆరో గ్యం క్షీణించి పోతున్నది. డాక్టర్లు ఏ వ్యాధి లేదంటున్నారు?!

నైరుతి, ఆగ్నేయం గుంటలు పూడ్చి వేసి పైపులైను భూమిపైన అమ ర్చుకోండి. మీ శ్రీవారు తప్పక ఆరోగ్య వంతులవు తారు.

కృష్ణవేణి శ్రీరంగం వెంకటగిరి

* మా యింటి నిండా ఫోటోలు న్నాయి. ఆయనకు పరమ విచిభక్తి వాస్తుపరంగా ఉండవచ్చా?!

దేవుడి గదిలో తప్ప ఇతరత్రా ఎక్కడా దేవుడిపటాలు తగిలించడం కూడా కొన్నిచోట్ల అపచారం, వాస్తు దోషం ఏర్పడే ప్రమాదం వుంది.

సూపర్ స్పెషలిస్టులతో ఆరోగ్య సలహాలు

పాఠకుల ఆరోగ్యపరమైన సందేహాలకు సంబంధిత సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల చేత సమాచారం అందించడం కోసమే ఈ శీర్షిక; మీ సందేహాలు, ప్రశ్నలు

ఆరోగ్య దీపిక
జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 2327354

చిరునామాకు పంపండి!

మధుమేహం శీఘ్రస్ఖలనం

ఎం.వెంకయ్య మోపూరు

* నాకు తొమ్మిదేళ్లుగా షుగర్ వ్యాధి ఉంది. ఈ మధ్య త్వరత్వరగా స్ఖల నమైపోతోంది. ఎంత ప్రయత్నం చేసినా రెండు నిమిషాలకన్నా ఎక్కువసేపు నిలబడటం లేదు. పరిష్కారమార్గం తెలియజేయ గలరు?

మధుమేహం ఉన్నవారిలో శీఘ్ర స్ఖలనం సహజ పరిణామం. లైంగిక భావన కలిగినప్పుడు పురుషాంగంలోకి రక్తం అతి వేగవంతంగా ప్రసరణ జరుగు తోంది. మధుమేహం వల్ల రక్త నాళాలలో జరిగే మార్పుల వల్ల పురు షాంగం ఉద్రేకతకు సరిపోయినంత రక్త ప్రసరణ జరగక పోవడం వల్ల, త్వరగా అయిపోతుందే! అనే మానసిక ఆందోళన వల్ల శీఘ్రస్ఖలనం మరింత సమస్యగా తయారౌతుంది. ఈ సమస్యకు సెక్స్ కౌన్సిలింగ్‌తోపాటు అనేక సెక్స్ భంగి మల ద్వారా పరిష్కారం ఉంది.


ఎం.మహేశ్వరి నెల్లూరు

* నా బరువు 78కేజీలు. ఈ మధ్యనే నాకు షుగర్ వచ్చింది. మా ఆయ నకు కూడా షుగర్ వుంది. మావారి నుండి నాకు సెక్స్ ద్వారా షుగర్ వస్తుందా?

షుగర్ వ్యాధి అంటు వ్యాధి కాదు. కాబట్టి మీ వారి నుంచి మీకు సెక్స్ ద్వారా వచ్చే సమస్యే లేదు. వంశపారం పర్యం, అధిక బరువు, వ్యాయామం లేకపోవడం, మానసిక వత్తిడి, మందు, పొగ, పాన్‌పరాగ్, గుట్కా, కిళ్లీ వంటి మాదకద్రవ్యాల అలవాటు చివరగా వృద్ధాప్యాలు మధుమేహ వ్యాధికి ప్రధాన కారణాలు. వీటిలో అధిక బరువు మీకు సమస్య కావచ్చు. ముందు మీరు డయా బెటాలజిస్ట్, డైటీషియన్, వ్యాయామాల (జిమ్)ల సమన్వయంతో బరువు తగ్గే ప్రయత్నం చేయండి.

ఎం.ఆర్.కె.రెడ్డి గూడూరు

* మధుమేహం ఉన్నవారికి ఎయిడ్స్ త్వరగా వచ్చే అవకాశం వుందా?



డా॥ ఇ. సుధాకర్ M.B.B.S.,(DHB) FM
డయాబెటాలజిస్ట్
మూడువాళ్లవీధి, పొగతోట,
నెల్లూరు-1. సెల్: 94402 75152

ఎయిడ్స్ రావటానికి ప్రధాన కార ణాలు విచ్చలవిడి అక్రమ శృంగారం, రక్తమార్పిడి, తల్లి నుండి బిడ్డకు, శుభ్ర పరచని సిరంజీలు, బ్లేడ్లు వాడకాలు. అసలు హెచ్ఐవి వైరస్ సోకిన వ్యక్తి ఎయిడ్స్ రోగిగా మారటానికి, ఐదు నుండి పది సంవత్సరాలు పడుతుంది. ఎవరికి రోగ నిరోధకశక్తి తక్కువ వుం టుందో - వారు త్వరగా ఎయిడ్స్ రోగిగా మారిపోతారు. సహజంగానే మధుమేహ వ్యాధిగ్రస్తులలో రోగనిరోధక శక్తి తక్కు వగా వుంటుంది. ఈ కారణం చేత హెచ్ఐవి కూడా త్వరగా సోకే అవకాశం వుంది. వారు ఎయిడ్స్ రోగిగా మారే క్రమమూ త్వరగానే సాగుతుంది.

ఆరోగ్యం - మహాభాగ్యం

ఎ.ఆరోగ్యస్వామి నెల్లూరు

* అనారోగ్యానికి కారణాలేమిటి? ఆరో గ్యంగా వుండాలంటే ఏంచేయాలి?

శారీరకంగా, మానసికంగా బాగుం డడాన్ని ఆరోగ్యం అంటారు. 2000 సంవత్సరం నాటికి అందరికీ ఆరోగ్యం ఒట్టి నినాదంగా మిగిలిపోయింది. కాని నేడు ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఎన్నో రకాల అంటు వ్యాధులు ప్రబలి ఎంతో మంది చిన్నారులను పొట్టనబెట్టుకుంటు న్నాయి. నేడు మనం పీల్చే గాలి, త్రాగే నీరు, తినే ఆహారం కలుషితమై పోతు న్నాయి. అంతేగాకుండా నేటి ఆధునిక జీవన విధానాల వల్ల, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్ల మరెన్నో జబ్బు లను కొని తెచ్చుకొంటున్నాం. 75% జబ్బులు కలుషితమైన నీరు త్రాగడం ద్వారా వచ్చేవే!

త్రాగడానికి ప్రతి ఒక్కరికి పరిశుభ్ర మైన నీరు లభించితే 75% జబ్బులను నివారించవచ్చు. పరిసరాల పరిశుభ్రత పాటించాలి. వనసంరక్షణ, జలసంరక్షణ ఉద్యమాలను చేపట్టాలి. ఆరోగ్యం అనేది అంగట్లో కొనుక్కొనే వస్తువు కాదు. అన్ని జబ్బులు కేవలం మందులు, మాకులతో నయం కావు. 10% జబ్బులను మాత్రం డాక్టర్లు నయం చేయగలరు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందిం చుకోవాలి. మంచి ఆహారపు అలవాట్లను, జీవన విధానాలను పాటిస్తే చాలా జబ్బులు మనదరి చేరవు. జబ్బులతో బాధపడేవారు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే అవి తగ్గుముఖం పడ్తాయి. కొన్నైతే పూర్తిగా నయం అవుతాయి. ప్రొద్దుటే నిద్రలేచి వ్యాయామశాలకు వెళ్లండి. ఆరోగ్యానికి రాజమార్గం వ్యాయామం ఒక్కటే. ఆరోగ్యానికి మంచి టానిక్ వ్యాయామం. శ్రమైక జీవనమే మన ఆరోగ్య రహస్యం.

మనం ఒక సైకిలో, స్కూటరో, కారో కొనుక్కుంటే వాటి మెకానిజం గురించి కొంత తెలుసుకుంటాం. మనిషి కూడా ఒక వాహనమే. విచిత్రమేమి టంటే మన శరీరంలో ఏయే అవయ వాలున్నాయి? అవి చేసే పనులేమిటి? అని మనలో చాలా మందికి తెలియదు. ఇప్పుడు మా లేబొరేటరీలో 'థైరోకేర్ - ముంబై' వారి సహకారంతో మీ అవయవాలన్ని సరిగ్గా పని చేస్తు న్నాయో, లేదో తెలియజేసే 36పరీక్షలు (కంప్లీట్ ఆరోగ్యం ప్రొఫైల్) కేవలం రు.1000/-లకే చేస్తున్నాం. ఈ పరీక్షల ద్వారా మనకు ఏవైనా జబ్బులుంటే ముందుగా తెలుసు కొనవచ్చు. తద్వారా మనం ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించవచ్చు. చికిత్సకన్నా నివారణ ఉత్తమం.



డా॥ యం.పెంచలరెడ్డి M.D., DCP
రోగనిర్ధారణ శాస్త్రవేత్త మరియు స్థూలకాయ నివారణ నిపుణులు
ఒబేసిటీ క్లినిక్ - 2000 A.D
ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు
ఫోన్: 0861 - 2324405

సినిమా

చీరలోనే శృంగారముంది

చీలికలు, పీలికల దుస్తుల్లో కంటే చీరకట్టులోనే సెక్సీగానే కనిపించవచ్చు నని భూమిక చెప్పింది. ఖుషీ ఫేం భూమిక నటించిన ఒక్కరు సూపర్ హిట్ కావడంతో ఆమె పలు తెలుగు చిత్రాల్లో నటిస్తుంది. ప్రతి విషయాన్ని ఆచితూచి మాట్లాడటం భూమికకు అలవాటు. జీవితంలో సినిమాలేగాక, కుటుంబంతో హాయిగా గడపడం ఆనందంగా జీవిం

భూమిక

చడం చాలా ముఖ్యమంటుంది. తెలుగులో బోలెడన్ని చిత్రాల్లో నటించమని అడుగుతున్నా మంచి చిత్రాలు మాత్రమే ఎంచుకొంటున్నానంది. నాది క్రేజ్‌ని క్యాష్ చేసుకొనే మనస్తత్వం కాదు. కథలోని పాత్ర పట్ల శ్రద్ధ తీసుకొంటా. అలా ఇష్టపడి చేసిన సినిమానే ఒక్కడు. నేనెప్పుడూ వేషాల కోసం వేడుకోలేదు. అవకాశాలు నన్నెతుక్కుంటూ వచ్చాయి. గ్లామర్ పాత్రలు ప్రత్యేకంగా పోషించ నక్కరలేదు. వాస్తవం చెప్పాలంటే చీరలోనే అందంగా సెక్సీగా కనపడొచ్చుంది. తెలుగు, తమిళ భాషలకు సమాన ప్రాధాన్యతనిచ్చి నటిస్తానని భూమిక చెప్పుకొచ్చింది.

నిజం ఒప్పుకొన్న నిజం హీరోయిన్

ఇతియట్, పెళ్లాం ఊరెళితే, నిజం చిత్రాలు హిట్ కావడంతో శివమణి, ఆంధ్రావాలా చిత్రాల్లో నటించే ఛాన్స్ కొట్టేసింది హీరోయిన్ రక్షిత. శివమణి మూటింగ్ గ్యాప్‌లో రక్షిత పిచ్చాపాటీగా మాట్లాడింది. నిజంలో మీ పాత్ర కాస్త అతిగా వున్నట్లుందే అంటే దర్శకులు చెప్పినట్టు చేయడమే తన పనంది. నిజంలో అద్దం ముందు నిలబడి నటించిన సన్నివేశంలో నటించను తనకూ సిగ్గుగా అనిపించినట్లు ఒప్పుకొంది. గ్లామర్ పాత్రలంటే పెద్దగా ఇష్టముండదంది. రేఖ, షబానా ఆజ్మీ, టాబులా వైవిధ్యమైన పాత్రలు పోషించాలని వుంది. ఆర్ట్స్ ఫిలిమ్స్‌లో కూడా నటించాలనుకొంటున్నా. కాని అవకాశాలు వస్తే కదా అంటుంది. అప్పటి వరకు ఫీల్డ్‌లో వుండాలంటే కొన్ని చెత్త పాత్రలు పోషించక తప్పదంది.

మా వారు మంచివారు

రెండు నెలల క్రితం బెంగుళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను పెళ్లి చేసుకొన్న హీరోయిన్ సౌందర్య శ్వేతనాగు చిత్రంలో నటించను హైదరాబాద్ వచ్చింది. మూటింగ్ గ్యాప్‌లో మాట్లాడుతూ సంసార జీవితం బాగుందంది. ఇన్నాళ్లు నా గూర్చి ఆలోచించుకొనేదాన్ని. ఇక మా ఆయన గూర్చి కూడా ఆలోచించాలి. ఆయన గూర్చి ఆలోచిం


సౌందర్య

చడం, ఎదురు చూడడం కొత్తగా వుంది. ఆయన మాకు దగ్గర బంధువు కావడం, చిన్నప్పట్నుంచీ బాగా తెలియడంతో ఇద్దరం తక్కువ సమయంలోనే కలసిపోయాం. మా ఆయన నాకు పదేళ్ల వయసు నుంచి తెలుసు. సినిమాల్లోకి వెళ్లాక ఆయనను కలవలేదు. ఆయనే పెద్దలతో మా పెళ్లి ప్రపోజల్ తెచ్చి నన్ను తనదాన్ని చేసుకొన్నారు. పెళ్లయిన తర్వాత సినిమాలు మానేయాలని రూల్ లేదు. కాజోల్, మాధురీ దీక్షిత్‌లు నటిస్తున్నారు. తాను కూడా ప్రేక్షకుల ఆదరణ వున్నంత కాలం నటిస్తానని చెప్పింది సౌందర్య.

అపార్ట్‌మెంట్ కోసం మతం మార్చిన తార

సినిమాల్లో వేషం మార్చినంత సులువుగా హీరోయిన్ లారాదత్తా మతం మారిన విషయం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. లారా నటించిన అందాజ్ చిత్రం బాగా ఆడుతుండడంతో ఆమె ఇంటి ముందు నిర్మాతలు `క్యూ' కట్టారు. దీపముండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే థియరీతో పారితోషికం బాగా పెంచేసింది. నలుగురూ తనింటికి వస్తుండడంతో పోష్‌గా వుండాలని ముంబాయి బాంద్రా ప్రాంతంలోని సెయింట్ పాల్స్ వీధిలోని త్రీబెడ్‌రూం ఫ్లాట్‌లోకి మారింది. ఇక్కడ ప్రవేశం లభించాలంటే ఒకే మతం వారైవుండాలట. కాబట్టి

తొరవ 11వ పేజీలో



'శ్వేతనాగు'లో సౌందర్య, అబ్బాస్

మనిషిక్కడ - మనసక్కడ

ప్రేమ విశ్వజనీయమైనదని చాటుతున్నారు బాలీవుడ్ హీరోయిన్లు. సెలీనా జైట్లీ, మనీషా కొయిరాల. సెలీనా నటించిన ఒక్క చిత్రం విడుదల కాకపోయినా ఆమె ప్రేమ విషయం చర్చనీయాంశమయ్యింది. జాన్‌శీన్ చిత్రం షూటింగ్ కోసం థాయ్‌ల్యాండ్ వెళ్లిన సెలీనా, జర్మనీకి చెందిన యువకుడు అలెక్స్‌తో ప్రేమలో పడింది. అలెక్స్ - స్విట్జర్లాండ్‌లో వుద్యోగం చేస్తున్నాడు. అతని కోసం ఆమె నెలకొకసారి స్విట్జర్లాండ్

తారల విదేశీ ప్రేమ

వెళ్తే ఆమె కోసం అతను ఇండియా వస్తున్నాడు. గతంలో నానాపటేకర్, హాస్సేన్‌తో తిరిగిన మనీషా కొయిరాలను విదేశీయుడు సెసిల్ ఆంటోని మధ్య ప్రేమ చిగురించింది. ప్రతి నిత్యం ఇద్దరు ఫోన్‌లో మాట్లాడుకొంటుంటారట. త్వరలోనే తామిద్దరం ఒకటవుతామంటుంది మనీషా. సీనియర్ హీరోలకు సెకండ్ ఫ్యామిలీలు కాకుండా దూరపు యువ ప్రేమికులను సంపాదించుకొన్నందుకు ఈ హీరోయిన్లను అభినందిద్దాం.

నవ్వుల వనంలో "వసంతం"

`వసంతం' చిత్రం ముక్కోణపు ప్రేమ కథ. ముక్కోణపు ప్రేమ కథలు సర్వసాధారణమై పోయాయి. ఈ కథలో అశోక్ (వెంకటేష్) అనే అబ్బాయి, నందిని (ఆర్తి అగర్వాల్) అనే అమ్మాయిని ప్రేమిస్తాడు. పనిలో పనిగా షరా మామూలుగా జూలీ (కళ్యాణి) అనే అమ్మాయిని కూడా ప్రేమిస్తాడు. ఈ ఇద్దరమ్మాయిలకు అశోక్ అంటే ఎంతో ఇష్టం, అలాగే అశోక్‌కు ఆ ఇద్దరమ్మాయిలంటే వల్లమాలిన ప్రేమ.

అశోక్, జీవితంలో ఏదో ఒక మంచి కార్యం సాధించాలనే పట్టుదల వున్న అబ్బాయి. ఆదర్శం కోసం

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

పాటుపడేవాడు. అలాంటి యువకుడు తన జీవితంలో తోడుంటే బాగుంటుందని ప్రతి యువతి ఆశపడేంత ఆకర్షణీయత కలిగినవాడు. అందుకే నందిని, జూలీ ఇద్దరూ అతన్ని గాఢంగా ప్రేమించారు. ఒకరిపై మరొకరికి ప్రేమ కలిగాక ఆ సంగతి తెలుత ఎవరు బైట పెట్టాలన్న తర్జనభర్జనల్లో వుంటారు. అశోక్, నందినులు, ఎలాగో ధైర్యం చేసుకొని డోలాయమానం వీడి నందిని తన ప్రేమను ఒక ఏకాంత సౌధంలో అశోక్‌కు తెలియజేస్తుంది. ఇక అశోక్ ఊహకందని విధంగా ఆనందపడిపోతాడు. తన

తొరవ 11వపేజీలో



7వ వర్థంతి

మాతృదేవతకు కారకులు

పి.వి.సుబ్బారెడ్డి గారు

(రిటైర్డ్ డిప్యూటీ కలెక్టరు, నెల్లూరు)

పరమపదించి 21.7.2003 తేదికి

పదు సంవత్సరాలు పూర్తవుతాయి

వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని

భగవంతుని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

భార్య: పి.పద్మావతమ్మ

కుమార్తెలు, అల్లుళ్ళు:

చలమల ధనూజ... వెంకటరమణారెడ్డి,

వేమూరెడ్డి గాయత్రి... బిజయరాఘవరెడ్డి

సోదరులు, మరదళ్ళు:

పి.శ్రీనివాసులురెడ్డి... సుగుణమ్మ

పి.జనార్ధనరెడ్డి... బుజ్జమ్మ

జి.జయరామిరెడ్డి (అమెరికా)... రమాదేవి

మనుమలు, మనుమరాండ్రు: తిక్కవరపు సుధాంత... శ్రీనివాసులురెడ్డి


కాటంరెడ్డి అర్చన - పవన్‌కుమార్‌రెడ్డి, చలమల వెంకటకృష్ణచైతన్య

వేమూరెడ్డి అర్జున్‌రెడ్డి, మునిమనుమరాలు: తిక్కవరపు సంజనారెడ్డి

పి.వి.సుబ్బారెడ్డి గారు

పద్మావతి యాడ్స్, సెల్: 98481 58915

ప్రథమ వర్థంతి



మాకు అత్యంత ప్రియతములు, మా అభ్యున్నతికి కారకులు, బంధు జనప్రియులు

కే॥శే॥ చేవూరు

సుబ్బరామిరెడ్డి గారు

(యల్లాయపాళెం, నెల్లూరు జిల్లా)

పరమపదించి 21.07.2003 తేదికి

సంవత్సరం నిండుతున్న సందర్భంలో

వారిని సంస్మరించుకొంటూ...

కుటుంబ సభ్యులు

కే॥శే॥ చేవూరు

సుబ్బరామిరెడ్డి గారు

(యల్లాయపాళెం, నెల్లూరు జిల్లా)

వారఫలాలు

తేది19.7.2003 నుండి 25.7.2003వరకు వృషభంలో రాహువు; మిథునంలో శని, శుక్రులు; కర్కాటకంలో గురు, రవి, బుధులు; వృశ్చికంలో కేతువు; కుంభంలో కుజుడు; మీన, మేష, వృషభాలలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

ఉద్యోగార్థులకు అవకాశాలు; విదేశీ దూరప్రాంతాలకుపోయే అవకాశాలు పొందుతారు. ఆర్థికంగా కొంత బాధలుంటాయి. కేసులు వ్యవహారాలు సర్దుబాటుకాగలవు. రుణాలు పొందుతారు. ఆదాయం కంటే ఖర్చు ఎక్కువగా వుంటుంది. కుటుంబంలో ఏదో ఒకవిధంగా బాధపడుతుంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో గుర్తింపు, ప్రశంసలుంటాయి. కుటుంబంలో అనారోగ్య బాధిత లుండవచ్చు. వాణిజ్య అవకాశాలు సరిగా ఉండవు. వారం మధ్యలో శుభవార్తలు వింటారు. విద్యాప్రగతి బాగుంటుంది.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

ఆర్థికబాధలు ఎక్కువగా ఉంటాయి. చేబదుళ్లు, రుణాలు చేయవలసి ఉంటుంది. పనులు జరగడానికి ముందు భయం కలిగిస్తాయి. తర్వాత నెరవేరగలవు. వత్తిడి ఎక్కువ. ఆరోగ్యం కూడా సరిగా ఉండదు. ఆలోచనలు ఒకటైతే జరిగేది మరొకవిధంగా ఉండవచ్చు. ప్రయాణాలు వారం మొదట్లో కలుగుతాయి. ఉద్యోగులకు పనిభారంతో పాటు అదనపు బాధ్యతలు, మంచి గుర్తింపు ఉంటుంది. రాజకీయంగా పైచేయిగా ఉంటుంది. భవిష్యత్తులో జరగాల్సిన విషయాలపై నిర్ణయాలుంటాయి. వాణిజ్య, వృత్తి రంగాలవారికి రుణాలు, పెట్టుబడి అవకాశాలు పొందుతారు.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థికస్థితి బాగుండి ఆదాయం పెరుగుతుంది. కుటుంబ ఖర్చులు, విలాస ఖర్చులు పెరుగుతాయి. రాజకీయ ప్రాబల్యం కాపాడుకొంటారు. సంఘ కార్యక్రమాలలో పాల్గొంటారు. కేసులలో గెలుపు, రుణాల పరిష్కారం కొంతమేరపొగుతుంది. కుటుంబంలో ఒకరిద్దరు అనారోగ్యబాధ పొందుతారు. ఉద్యోగరంగంలో బాధ్యతల భారం ఉంటుంది. ప్రభుత్వసహకారం ఉంటుంది. శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి. ప్రయాణంలో వస్తు నష్టం ఉంటుంది. ఉద్యోగార్థులకు, విద్యార్థులకు అవకాశాలు బాగుంటాయి.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

రావలసిన బాకీలు నిలబడిపోతాయి. స్థిరాస్తుల వ్యవహారాలు ఇబ్బంది కలిగించవచ్చు. పేర్లు, పెట్టుబడులపై లాభాలు తగ్గవచ్చు. స్థితిబాగున్నా ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. బంధువులతో, సన్నిహితులలో చిన్నచిన్న విభేదాలు కలుగవచ్చు. ఉద్యోగులకు పనిభారం ఎక్కువ. అయితే అధికార వర్గ అనుకూలత బాగుంటుంది. ఉద్యోగార్థులకు, విద్యార్థులకు అనుకూల సమయం. శుభకార్య నిర్ణయాలు, ఆర్థికాభివృద్ధి నిర్ణయాలు వాయిదా పడవచ్చు. అనుకున్న పనులు నిదానంగా సాగుతాయి. శరీర గాయాలు తగల వచ్చు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆర్థిక ఇబ్బందులుండినా పనులు జరగడంలో ఇబ్బందులుండవు. ముఖ్య బంధువర్గంలో అనారోగ్యబాధలుంటాయి. డబ్బు సర్దుబాట్లు, రుణాలు తప్పవు. వ్యాపార రంగంలో స్తబ్ధత ఏర్పడుతుంది. బంధువుల రాకపోకలతో ఖర్చులుంటాయి. ఉద్యగులు కూడా పనులవత్తిడికి ఎక్కువగా బాధపడతారు. రాజకీయ రంగాలవారికి ప్రత్యర్థి వర్గ బాధలు, సన్నిహితులవల్ల బాధలుంటాయి. షేర్లు, పెట్టుబడులనుండి కొద్దిపాటి లాభాలుంటాయి. విద్యార్థులకు కొంత భయం, ఏకాగ్రత తగ్గడం ఉంటుంది. శుభకార్య నిర్ణయాలు ఆలస్యం కావచ్చు. కేసులు ప్రతికూలం కావచ్చు. ఆరోగ్యలోపం ఉంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

ఆదాయం ఖర్చులు సమానంగా ఉంటాయి. అవసరమైనకొద్ది రుణం కూడా ఉంటుంది. కొత్త కాంట్రాక్టులు, వ్యాపారాలలో భాగాలు లభించవచ్చు. మంచి ఆఫర్ ఉంటుంది. ఉద్యోగులకు పైసంపాదన అధికారుల అనుకూలత ఉంటుంది. రాజకీయ ప్రాముఖ్యతను పెంచుకొంటారు. ఉద్యోగార్థులు ఉద్యోగ, విదేశీయాన అవకాశాలు దొరకవచ్చు. పేర్లు, పెట్టుబడు లపై లాభాలుంటాయి. ఒకటి రెండు విషయాలలో తక్కువ కేడర్‌తో వివాదాలు రావచ్చు. స్థిరాస్తులు, వాహనాల వంటివి కొన ప్రయత్నాలు చేస్తారు.

పంచాంగం

జూలై తిథులు
ఆషాఢ బహుళ

తేది19 శని షష్ఠి రా 10.46గం.లకు
తేది20 ఆది సప్తమి రా 12.02గం.లకు
తేది21 సోమ అష్టమి రా 1.48గం.లకు
తేది22 మంగళ నవమి రా 3.43గం.లకు
తేది23 బుధ దశమి రా 5.30గం.లకు
తేది24 గురు ఏకాదశి పూర్తిగా
తేది25 శుక్ర ఏకాదశి ఉ 7.41గం.లకు

స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఏ

తుల

(చిత్త3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొనాలి. ఆర్థికపరిస్థితి బాగుంటుంది. ఆదాయంలో పెరుగుదల ఉంటుంది. ప్రభుత్వ మూలక సహకారం పొందుతారు. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. అధికార వర్గంలో సహకారం ఉంటుంది. ఎదురుచూసే రుణాలు, ఆర్థిక అనుమతులు పొందుతారు. ఉద్యోగావకాశాలు వస్తాయి. క్రయవిక్రయాలు గాని, షేర్లు వ్యవసాయ మూలకలాభాలు ఆర్థికస్థితిని పెంచుతాయి. వాహనరిపేర్లు, కుటుంబ సభ్యుల వల్ల వ్యయం పెరగడం జరుగుతుంది.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మనస్థిమితం సరిగా ఉండదు. ఆందోళన, అనుమానం ఎక్కువగా ఉంటుంది. కుటుంబంలో చిన్నచిన్నవివాదాలు రావచ్చు. అనుకున్న పనులు సరిగా జరగవు. ఆదాయ, వ్యయాలు సమానంగా ఉంటాయి. భూములు, గృహ సంబంధమైన తగాదాలుంటే కొనసాగుతాయి. ఉద్యోగులకు కార్యభారం ఎక్కువగా ఉంటుంది. వ్యాపార, వ్యవసాయ రంగాల వారికి రుణాలు అందుతాయి. భూములపై ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ఉద్యోగావకాశాలు, విదేశీ ప్రయత్నాలు స్వల్పంగా ఉంటాయి. విద్యాప్రగతి బాగుంటుంది. కుటుంబంలో అనారోగ్యబాధలుంటాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

తొందరపడకుండా పనులు జరుపుకొనండి. ప్రతికూలత ఎక్కువగా ఉంటుంది. కొన్నిపనులు మాత్రమే జరుగుతాయి. ఆర్థికస్థితి సరిగా ఉండదు. ఖర్చులు పెరిగిపోతాయి. రాజకీయ ప్రాబల్యానికి ఆటంకాలు కలిగిస్తారు. బంధువర్గంలో ఆర్థికనష్టాలు, ఆరోగ్యలోపాలగురించి వింటారు. అధికారులవల్ల ఉద్యోగులకు బాధలు పెరుగుతాయి. విద్యార్థుల కృషిలో లోపం, మతిమరుపు ఉంటుంది. వాణిజ్య అవకాశాలు తప్పిపోయాయి. అనవసర వ్యవహారాలలో తలదూర్చి ప్రమాదాలలో పడే అవకాశముంది. కేసులు వాయిదా కోరండి. పారిశ్రామిక రంగంలో కొద్ది ప్రగతి కనపడుతుంది. వారం చివర ఆరోగ్యలోపముంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ ధనిష్ఠ 1,2పాదాలు)

ఆదాయం కంటే ఖర్చులెక్కువగా ఉంటాయి. అనుకున్న పనులలో ఆలస్యం ఉన్నను సవ్యంగానే జరుగగలవు. వత్తిడి ఎక్కువగా ఉంటుంది. వ్యాపార, షేర్లు, పెట్టుబడిరంగాలలో స్వల్పంగా ఆదాయమున్నా, పెరుగుదలకు అవకాశాలు తప్పి పోవచ్చు. ఉద్యోగమార్పు, స్థానాంతర ప్రయత్నాలుంటాయి. ఉద్యోగార్థులకు అవకాశాలు లభించగలవు. ఆత్మీయులైనవారికి ఆరోగ్య లోపం కలుగవచ్చు. రాజకీయ ప్రాబల్యానికి మంచి సమయం. కుటుంబంలో కొంచెం వివాది ప్రాయాలుండవచ్చు. కేసులు వాయిదా పడగలవు. విద్యార్థులకు మంచిగుర్తింపు ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు వెనుకబడవచ్చు.

కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

ఆర్థికపరిస్థితి సామాన్యంగా ఉండి, జమాఖర్చులు సరిపోతాయి. అనుకున్న పనులు కొంత ఆలస్యం అయినా విజయం లభిస్తుంది. బంధువర్గములోనివారికి అనారోగ్య బాధ, వ్యాపార,కాంట్రాక్ట్ అవకాశాలు తప్పిపోవడం ఉంటుంది. ఆశించేరుణాలు, చెల్లించే రుణాలు అందుతాయి. ఉద్యోగులకు పనిభారం, అధికారుల అనుకూలత బాగుంటుంది. షేర్లు, క్రయవిక్రయాలు లాభిస్తాయి. రాజకీయాభివృద్ధికి ఇబ్బందులు కలుగగలవు. శరీరానికి గాయాలు, వస్తువాహన రిపేర్లుంటాయి. అనుకోని ప్రయాణాలుంటాయి. విద్యాప్రగతి సామాన్యంగాఉంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారం ఆర్థికరంగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖులవల్ల అనుకూలత బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. వాణిజ్యరంగంలో కాంట్రాక్టులవంటివాటిలో అవకాశాలు బాగుంటాయి. ఉద్యోగులకు పనిభారం, సమర్థత, అధికారుల సహకారం, కోర్టు వ్యవహారాలలో అనుకూలత, మిత్రులతో కాలక్షేపం వుంటుంది.బాకీల విషయంగా ప్రయత్నాలు చేస్తారు. విద్యార్థులకు మంచి కృషి ఉంటుంది. కుటుంబంలో సభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. అల్పులతో తగాదాలు రావచ్చు. శుభకార్య ప్రయత్నాలు వేగం అందుకుంటాయి.

జనవాణి

3వ పేజీ కొరవ

తను సంపాదించిన మస్తాన్‌సాహెబ్‌కు అందరూ నమస్కరించాల్సిందే.

హైదరాబాద్ ప్రొఫెసర్ కె.ఎన్.రావు

కావలి సినిమా హాళ్లు

వినోదాన్ని పంచాల్సిన కావలి సినిమా హాళ్లలో కనీస సౌకర్యాలు లేవు. ఇక్కడి సినిమా హాళ్లలో నెల్లూరులో మాదిరి 25, 20, 10 రూపాయలు టిక్కెట్ ఛార్జీగా వసూలు చేస్తున్నారు. కాని సీట్లు ప్రేక్షకులు కూర్చునేందుకు అనుకూలంగా లేవు. హాళ్లలో దుర్వాసన, దోమలబెడద, మరుగుదొడ్లలో గలీజు పరిస్థితులు. ఎసి ఎప్పుడోగాని వేయరు. కావలి సినిమాహాళ్లలో పరిస్థితులు మెరుగు పర్చేందుకు కొత్త ఆర్డీఓనైనా తగిన చర్యలు తీసుకోవాలి.

కావలి ఎవిఎన్. ప్రవీణ్‌చంద్రకుమార్

నర్రవాడలో పందుల బెడద

పుణ్యక్షేత్రమైన నర్రవాడ గ్రామంలో పందుల బెడద జాస్తిగా వుంది. వీటి సంఖ్య, సంచారం ఎక్కువపడం వల్ల గ్రామంలో అనారోగ్య పరిస్థితులు నెలకొంటున్నాయి. పిల్లలు వింతవ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామంలో పందుల నిర్మూలనకు పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి చర్యలు తీసుకోవాలి.

నర్రవాడ ఎస్.హుస్సేన్

గూడూరు గోడు పట్టదా?

గూడూరు పట్టణం అభివృద్ధి విషయం ఇటు ఎమ్మెల్యేగాని, అటు మునిసిపల్ ఛేర్మన్‌గాని పట్టించుకోవడం లేదు. రాజకీయాల మూలంగా గూడూరులో అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లున్నాయి. పారిశుధ్యం, మంచినీటి సౌకర్యం, రోడ్ల అభివృద్ధి విషయాలు సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల బాధలు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోతే ఎలా?

గూడూరు ఎల్వీ సుబ్బయ్య

ఉద్యోగాల పేరుతో మోసం

మద్రాసు కల్పకం అటామిక్ కేంద్రంలో వుద్యోగాలు ఇప్పిస్తానని ఒక వ్యక్తి మనుబోలు మండలంలోని రెవిన్యూ వుద్యోగులకు ఫోన్లు చేసి బుండ [illegible]

నెల్లూరులో క్షీణించిన పారిశుధ్యం

నెల్లూరులో పారిశుధ్య పరిస్థితులు మరీ క్షీణించాయి. మునిసిపల్ యంత్రాంగం చెత్తా, చెదారాలు, కాల్వలలో సిల్టల తొలగించే కార్యక్రమాన్ని ఎప్పుడో మర్చిపోయింది. దీని వల్ల పట్టణంలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దోమల మూలంగా జమిన్‌రైతులో వ్రాసినట్లు పిల్లలకు జ్వరాలు ప్రబలుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ప్రకటించిన దృష్ట్యా ఈసారైనా చెత్తా, చెదారం తొలగింపు చర్యలు, దోమల నిర్మూలనకు గట్టి కృషి చేయాలి.

నెల్లూరు పి.అరుణకుమారి

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

వీరు చెట్ల క్రింద పడి వుండవలసినదే. రెండు చినుకులు బడితే ఇక వారి గతి చెప్పనక్కరలేదు. ఎవరైనా ఒకరు పాతరోగులు నిలబడేందుకు ఒక శాల నిర్మించియిచ్చి పుణ్యం కట్టుకోవడం మంచిది. పెద్ద డాక్టరు కృషి చేస్తే ఎందరో చేయగలిగిన దాతలు వున్నారు.

లాకప్‌లో చావు

కాకుపల్లి చోరి సందర్భంలో 4తేది అరెస్ట్ గావించబడిన పసుపులేటి రంగయ్య అనే వ్యక్తి ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌లో 13తేది మరణించినట్లు తెలుస్తున్నది. దీని గూర్చి పలు వదంతులు వ్యాప్తిలో వున్నవి. డిఎస్పీ తక్షణం విచారించి తగిన చర్య జరుపుగాక.

-విమర్శకుడు

చిత్రజగత్
సూర్యకుమారి సంచలనం

తెలుగు హీరోలుకాని, మన నటులుకాని, చిత్రంలో కాని, సెట్స్ మీద కాని, తనను ఏ సన్నివేశంలోనూ తాకకూడదని ఆనాడు అభ్యంతరాలు చెప్పి వచ్చిన సూర్యకుమారి, ఈనాడు హిందీ చిత్ర రంగంలో ప్రవేశించి అర్ధనగ్నంగా నాయకుల ఒళ్లో కూడా కూర్చుంటోండడం మెడ్రాస్ సినీవర్గాలలో మొత్తానికి సంచలనాన్ని కలిగించింది. ఈ సంచలనానికి మూలం - మొన్న ఫిలింఫేర్‌లో ప్రకటించబడ్డ ఫోటోలే.

***

ఈ మధ్య ఫిలిం ఇండియా, ఫిలింఫేర్ మొదలైన ఉత్తర భారత పత్రికల్లో ప్రచురించబడుతున్న సూర్యకుమారి ఫోటోల్ని బట్టి చూస్తే - ఎర్రని పువ్వుల్ని తలలో ఈమె ఎక్కువగా ముడుస్తోన్నట్టు కనిపిస్తోంది.

మనకి కథలు లేవు? రచయితలు లేరా?

వినోదావారు దేవదాసు తీశారు. ప్రకాష్ పిక్చర్స్ వారు `దీక్ష' - `కన్నతల్లి' తీశారు. అవర్ ఇండియా వారు నాయిల్లు తయారు చేశారు. ఇలానే మన చిత్ర నిర్మాణం ఇతి వృత్తాన్ని అరువు పుచ్చుకొని బతుకుతోంది. మనకు మంచి మేధా సంపత్తిగల రచయితలు ఎందరో వున్నారు. ప్రసిద్ధ కథానికా రచయితలూ వున్నారు. ఉజ్వలమైన నవలలూ వున్నాయి. ఇన్ని వున్నా మన చిత్ర నిర్మాతలకి పొరుగింటి మీదే వుంటోంది కన్ను.

మెదడువాపు

4వ పేజీ తొరవ

మరో నలుగురు డాక్టర్లను కూడా అదనంగా పెట్టామన్నారు.

వాస్తవంగా మెదడువాపు రాకుండా ముందు జాగ్రత్తగా వేసే వ్యాక్సిన్‌ను మే నెలలోనే పిల్లలకు వేయించాలి. మూడు నెలలు దాటాక ఈ వ్యాక్సిన్ శరీరంలో పని చేయనారంభిస్తుంది. అధికార యంత్రాంగం 450 రూపాయల విలువ చేసే ఈ వ్యాక్సిన్‌ను పిల్లలకు వేయించను బద్ధకించి వ్యాధి ప్రబలిన తర్వాత హంగామా చేస్తున్నది. గత ఏడాది మెదడువాపు వ్యాధితో జిల్లాలో తొమ్మిది మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఈ వ్యాధిసోకిన వారు గత ఏడాది చికిత్స మొదలుపెట్టిన రెండు, మూడు రోజుల వరకు బతికే వారు. ప్రస్తుతం నాలుగైదు గంట్లోనే ప్రాణాలు కోల్పోతున్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు మెదడువాపు నిరోధక వ్యాక్సిన్ వేసినట్లు రికార్డుల్లో వ్రాసుకోవడం మినహా జిల్లాలో ఎక్కడా ఈ వ్యాక్సిన్ వేయలేదు. టౌన్‌లోని ప్రైవేట్ ఆస్పత్రుల వారు జ్వరంతో తమ వద్ద చేరిన పిల్లల తల్లితండ్రులను రకరకాలు భయపెట్టి దోచుకొంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం అలసత్వానికి జిల్లాలో ఎంత మంది పిల్లల ప్రాణాలు పోనున్నాయో? ఈ పాపం పూర్తిగా వైద్య ఆరోగ్య శాఖదేననాలి.

నామ్‌కేవాస్తేగా రక్షక్ పెట్రోలింగ్

జాతీయ రహదారిపై ప్రమాదాలు, అక్రమాలు అరికట్టేందుకు పోలీస్ శాఖలో ప్రవేశపెట్టిన `రక్షక్' పెట్రోలింగ్ వాహనాలు నామ్‌కే వాస్తేగా తయారయ్యాయి. నాలుగు నెలల క్రితం జిల్లాకు నాలుగు అత్యాధునిక రక్షక్ పెట్రోలింగ్ వాహనాలు అందాయి. ఇవి మూడు డివిజన్ కేంద్రాల్లో మూడుండగా, పట్టణంలో ఒకటుంది. ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీలు, ప్రయాణికులతో కిక్కిరిసివెళ్లే ఆటోలు, జీపులు, స్కూటర్లను వీరు నిలవరించి ప్రమాదాలు జరగకుండా కాపుకాయాలి. ప్రమాదాలు జరిగిన సమయంలో రక్షక్ వాహనాల్లో దగ్గరలోని ఆస్పత్రులకు క్షతగాత్రులను చేర్చాలి. రాత్రిపూట జాతీయ రహదారుల్లో దొంగతనాలు జరగకుండా చూడాలి. జాతీయ రహదారిపై ప్రతినిత్యం రెండు, మూడు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా ఇంత వరకు రక్షక్ వాహనాలు ఒక్కడి ప్రాణాలు కూడా కాపాడలేకపోయాయి. ఒక్కో రక్షక్ హైవే మొబైల్ వాహనంలో ఎస్‌ఐతోపాటు ఏడు మంది కానిస్టేబుళ్లుంటారు. వీరందరు ప్రతినిత్యం జాతీయ రహదారిలోని ఏదో ఒక ఒక హోటల్ వద్ద నిలుపుకొని టిఫిన్లు, భోజనాలు చేసి కునుకులు తీస్తున్నారు. ఒకరిద్దరు బర్రెల లారీలు, ఇతర రాష్ట్రాలకు సరకుల లోడ్‌తోవెళ్లే వాహనాలనే ఆపి మామూళ్లు దండుకొంటున్నారు. నిర్దేశించిన లక్ష్యం సాధించడంలో రక్షక్ పెట్రోలింగ్ వ్యవస్థ విఫలమయ్యింది. దీన్ని సరిదిద్దే ప్రయత్నాన్ని ఎస్పీ చేయాలి.

నెల్లూరు పోలీసాఫీసుకు భద్రత

నెల్లూరు పోలీసాఫీసుకు అదనపు భద్రత కల్పించారు. గుంటూరు రేంజ్ పరిధిలో నిషిద్ధ పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్ల విధ్వంసం కార్యక్రమాలు ఇటీవల పెరిగిపోయాయి. ఈ మధ్య దొరికిన ఒక ప్రముఖ నక్సల్ నాయకుని డైరీలో పోలీసు కార్యాలయాలపై దాడులు జరిపి ఆయుధాలు తీసుకెళ్లాలన్న పథకం బయటపడింది దీంతో ఐజి చంద్రశేఖరరెడ్డి జిల్లా పోలీసాఫీసు చుట్టు సోలార్ సిస్టంతో పని చేసే కంచె ఏర్పాటు చేయించారు. దీనికి రెండు లక్షలకుపైగా ఖర్చు పెట్టారు. ఈ కంచెను ఎవరైనా తాకిన వెంటనే సైరన్ మోగుతుంది. తాకిన వ్యక్తికి షాక్ తగులుతుంది. గతంలో పోలీసాఫీసులోకి రెండు ద్వారాల గుండా ఎటువంటి చెకింగ్ లేకుండా ఎవరైనా వెళ్లిపోయే వారు. కంచె ఏర్పాటుతోపాటు ఒకే ద్వారం నుంచి రాకపోకలు ఏర్పాటు చేశారు. ఈ ద్వారం వద్ద తనిఖీలు చేస్తున్నారు. పాత ఎస్పీ శ్రీనివాసరెడ్డి నక్సల్ హిట్‌లిస్ట్‌లో వున్నా ఇంత భద్రతా ఏర్పాట్లు పోలీసాఫీసుకు లేవు. కొత్త ఎఎస్పీ జనార్దన్ నక్సల్ హిట్ లిస్టులో వుండడంతో ఆయనకు అదనపు సెక్యూరిటీ ఇచ్చారు. ఇక నుంచి సామాన్యులు పోలీసాఫీసుకు వెళ్లడం కష్టమే.

సింహపురిని సుందరంగా తీర్చిదిద్దుతా!

నెల్లూరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 12తేది హరనాథపురం వద్ద సర్వేపల్లి కాలువపై 40లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో రోడ్ల విస్తరణ చేసి రవాణా సౌకర్యం సులభతరం చేసేందుకు 135కోట్ల రూపాయల అంచనాలతో 175 రోడ్లు, వంతెనల నిర్మాణపు పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అధికారులను కోరారు. పట్టణంలో డ్రైనేజి సిస్టమ్‌ను మెరుగు పర్చేందుకు నాలుగు కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపుతామన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మునిసిపల్ ఛైర్మన్ అనురాధ మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయలతో పట్టణంలో రోడ్ల పనులు చేపట్టేందుకు టెండర్లు పిలుస్తామన్నారు. నెల్లూరును సుందరంగా తీర్చిదిద్దుతానని చంద్రమోహన్‌రెడ్డి ఐదుశాఖల మంత్రిగా వున్నప్పటి నుంచి చెబుతున్నారు. ఎప్పటిలోగా ఆయన వాగ్దానాన్ని నెరవేర్చుతారో ఆ దేవుడికెరుక?

నవసమాజ నిర్మాణమే చిత్రకళ ధ్యేయం

ఉన్నతమైన మానవతా విలువలతో కూడిన నవ సమాజ నిర్మాణమే చిత్రకళ ధ్యేయమని హైదరాబాద్‌కు చెందిన యంగ్ ఎన్వాయిస్ ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షుడు, అంతర్జాతీయ చిత్రకారుడు బి.ఎ.రెడ్డి చెప్పారు. సర్వోదయ కాలేజీలో 12తేది `కళ ద్వారా జీవన విలువలు' అన్న అంశంపై జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. సమాజానికి మానవతా విలువలు వారసత్వ సంపదని, ఆ వారసత్వమే కళని పేర్కొన్నారు. ఉన్నత విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో భాగంగా రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. చిత్రకళ ద్వారా పిల్లల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతలోగాక మానవతా విలువలు కూడా పెంపొంది భవిష్యత్తులో ఆరోగ్యకరమైన నైతిక విలువలతో కూడిన సమాజాన్ని ఆవిష్కరించవచ్చున్నారు. సదస్సులో నెల్లూరుకు చెందిన చిత్రకారుడు రాజసింహకు ఎంగ్ ఎన్వాయిస్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతిష్టాకరమైన సంస్కృతి పురస్కారాన్ని అందజేసింది. సదస్సులో మాజీ మునిసిపల్ కమిషనర్ ధర్మారెడ్డి, పెరుగు సుజనారామం, కరిమద్దెల నరసింహారెడ్డి, పి.వి.రమణారెడ్డి, డిపిఆర్‌ఓ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

హెడ్మాస్టర్లకు సన్మానం

ప్రాథమిక స్థాయి నుండి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందని సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 12తేది జడ్పీ మీటింగ్ హాల్‌లో 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఏడాది జిల్లాలో టెన్త్ పరీక్షల్లో 67.8శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 77.79 శాతానికి పెరిగిందన్నారు. జిల్లాలో 23జిల్లా పరిషత్ హైస్కూళ్లలో వంద శాతం ఫలితాలు వచ్చాయి. పరీక్షలకు హాజరైన విద్యార్థులంతా ఫస్ట్ క్లాసులు సాధించిన ఘనత అనంతసాగరం జడ్పీ హైస్కూల్‌కు దక్కిందన్నారు. వచ్చే ఏడాదికి కూడా గణనీయమైన ఫలితాలు సాధించాలని మంత్రి అభిలషించారు. జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ ఈ సభకు అధ్యక్షత వహించారు. కలెక్టర్ అనంతరాము, జడ్పీ సిఇఓ గిరీష్, డిఇఓ నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పురిటి పిల్లల ఉచిత మాస్టర్ హెల్త్ చెకప్

నెల్లూరు పొగతోటలోని వసంత లక్ష్మి ఛారిటబుల్‌ట్రస్ట్ నేతృత్వంలో ప్రతిరోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంకాలం ఐదు గంటల వరకు పురిటి పిల్లలకు డాక్టర్ రవికుమార్ ఉచిత మాస్టర్ హెల్త్ చెకప్ చేస్తారు. పురిటి పిల్లల్లో తొలిదశలోనే మానసిక వైకల్యం, గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, మెదడుకు సంబంధించిన వ్యాధులు గుర్తించవచ్చున్నారు. దీని కోసమే ఈ హెల్త్ చెకప్ కార్యక్రమం చేపట్టామని, ప్రాథమిక దశలోనే వ్యాధులు గుర్తిస్తే తల్లితండ్రులకు, బిడ్డలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నెల్లూరు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోమంటున్నారు ట్రస్ట్ ఛైర్మన్ టి.వసంతలక్ష్మి.

పనిచేయవు

4వ పేజీ తొరవ

మరో వెయ్యి రూపాయలు భర్తుపెట్టిస్తున్నారు. ఈ భారాన్ని సామాన్య ప్రజలు భరించలేక పోతున్నారు. అత్యవసర మందులు ప్రభుత్వాస్పత్రులు బయట కొనుగోలు చేసేందుకు అనుమతి వున్నా ఈ ప్రమాణమేమిటో? జిల్లా కలెక్టర్ పెద్దాస్పత్రిలో డాక్టర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ పాడు పద్ధతిని మాన్పించాల్సి వుంది.



నెల్లూరీయుడు, దేశంలో ప్రైవేట్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జన్, హైదరాబాద్ గ్లోబల్ హాస్పిటల్స్ ఎండి. డాక్టర్ కంచర్ల రవీంద్రనాథ్ తనయ లక్ష్మీసైలజ, సూర్యతేజల వివాహ సందర్భంగా వధూవరులతో జనార్దనరెడ్డి, డాక్టర్ రవీంద్రనాథ్ దంపతులు.

దాచారు

4వ పేజీ తొరవ

చేసుకొని ఎక్సైజ్ శాఖ జల్సా చేసుకొంటున్నది. అక్రమ మద్యం విక్రయాలను, అధిక రేట్లకు కళ్లెం వేయాల్సిన ఎక్సైజ్ శాఖ వీటిని పెంచి పోషించడం కన్నా నీచం మరొకటుందా?

లంచాల బేడీ

5వ పేజీ తొరవ

విస్తృత సమావేశం కోడూరుపాడు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా మండల మైనార్టి మోర్చా అధ్యక్షునిగా సయ్యద్ సందాని, ప్రధానకార్యదర్శిగా పొట్టపాళెం గ్రామవాసి షేక్ రహంతుల్లాను ఎన్నుకొన్నారు. రూరల్ మండల పార్టి అధ్యక్షుడు బండి శ్రీకాంతరెడ్డి నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది.

మంచివారు

9వ పేజీ తొరవ

వున్నపళంగా అక్కడి కేథలిక్ చర్చికి వెళ్లి కన్వర్షేషన్ పుచ్చుకొని కేథలిక్‌గా బాప్టిజం తీసుకొన్నదట. పంజాబీ అమ్మాయి అద్దె ఇంటి కోసం మతం మార్చుకోవడం ఏమిటి? ఛాదస్తం కాకపోతే అని బాలీవుడ్ జనాలు సణుగుతున్నారు.

తెలుగులో జిస్మ్

హిందీలో బిపాసాబసును సెక్సిణిగా ఆవిష్కరించిన జిస్మ్ చిత్రాన్ని తెలుగులో దేహం పేరిట అనువదిస్తున్నారు. డబ్బింగ్ పనులు పూర్తయ్యాయని నిర్మాత మల్లిఖార్జునరావు చెప్పారు. తెలుగు అనువాదానికి రాజశేఖరరెడ్డి మాటలు వ్రాశారు.

చిత్రసమీక్ష

9వ పేజీ తొరవ

ప్రేమనూ వ్యక్తం చేస్తాడు. అశోక్, నందినులు ప్రేమనగర్‌లో విహరిస్తారు. `గోదారల్లె పొంగే నాలో సంతోషమే' అని పాడుతూ ఆడుతూ చిలిపి గిలిగింతల్లో తేలిపోతారు. ఈ పాటకు ఎస్.ఎ.రాజ్‌కుమార్ తన సంగీత సారథ్యంలో మధురిమలు అద్దాడు. బాలమురగన్ తన కెమరాతో ఆ పాట దృశ్యాన్ని ప్రకృతి నేపథ్యాన్ని సుందర నందనం చేశాడు. నిను చూడక ముందు తెలియదులే అసలింత అందమున్నదని' అనే పాట కూడి తనువుల తపనను హాయిగా రాగాలాపన చేసింది. సంపన్న కుటుంబానికి చెందిన నందినికి అశోక్ ప్రేమ తన సంపదకు మించిన సంపదగా తోచింది. చూపులు కలసిన శుభవేళలో అశోక్‌పై ప్రేమ జనించిన జాలికి, అశోక్ మీద ఎనలేని మక్కువ కలిగింది. ఎలాగైనా తన ప్రేమను గెలుచుకోవాలన్న పట్టుదల ఆమెలో పెరిగింది. జాలి పేదదైనా తన పరిధిలో తానుండే అమ్మాయి. కాని అశోక్ విషయంలో ఆమె తన పరిధిని అధిగమించింది. తన చుట్టూ అశోక్ రూపాన్ని నిలుపుకుంటూ ఆడుతుంది, పాడుతుంది, ఆనందిస్తుంది. అశోక్, నందిని, జాలీ ఈ ముగ్గురు ప్రేమికులు ఒక్కోసారి ఒక దగ్గర చేరుతారు. నందిని, జాలిపై జోకులు విసురుతుంది. జాలీ సిగ్గుతో తలవంచుతుంది. ప్రేమ గుబాళింపును అశోక్ చిరునవ్వుతో ఆనందిస్తాడు. ఆ ఆస్వాదనలో సమస్య తలెత్తుతుంది. ఇద్దరిలో ఎవరిని స్వీకరించాలి? విచిత్రమైన తన ప్రేమలోని ఈ సమస్యను ఎలా పరిష్కరించాలన్న సంఘర్షణలో చిక్కుకుంటాడు అశోక్. ఈ సంఘర్షణ మానవీయ సంబంధాలలోని పలు కోణాలను స్పృశిస్తూ ఆసక్తికరంగా సాగి ప్రేక్షకులు ఆశించే రీతిలోనే నైతిక విలువను నిలబెట్టూ అశోక్, నందినిని స్వీకరిస్తాడు.

తమిళ దర్శకుడు విక్రమన్ కథ వ్రాశాడు. స్క్రీన్‌ప్లే వ్రాశాడు. దర్శకత్వం వహించాడు. కక్షలు, కార్పణ్యాలు, పగలు, ప్రతీకారాలు ఈ చిత్రంలో కనిపించవు. మనసుల బంధాలు, మనుషుల అనుబంధాలు, ఆప్యాయతలు, అనురాగాలు, ప్రేమలు మాత్రమే వున్నాయి. చిత్రంలో ప్రేమ ప్రధానమైన అంశం. దర్శకుడు ప్రేమను వివిధ కోణాల్లో నడిపిన విధానం ప్రత్యేక ఆకర్షణ. నైతిక విలువలున్న ఏ హీరో ఇద్దరు అమ్మాయిలను ప్రేమించకూడదు. కాని ఇది సినిమాల్లో మామూలైపోయింది. ప్రేమకథకు దర్శకుడు సున్నితమైన వినోదాన్ని రంగరించాడు, నవ్వించాడు.

వెంకటేష్ ఇద్దరు భామలకు ప్రేమను పంచటంలో చిలిపిగా కలుపుగోలుగా నటించాడు. ప్రేమ ఘర్షణను చక్కగా ప్రదర్శించాడు. ఆర్తి అగర్వాల్, కళ్యాణి ప్రేమ ప్రభావాన్ని ప్రకటించి నటనలో రాణించారు. బ్రహ్మానందం, సునీల్, ఎల్బీశ్రీరాం, ధర్మవరపు సుబ్రహ్మణ్యం ఈ హాస్య బృందం నవ్వులు చక్కలిగింతలు పెట్టాయి. చింతపల్లి రమణ మాటలు సన్నివేశాల అంతస్సును పెంచాయి.

ఆకులు చిగురింపజేసే `వసంతం'లా ప్రేమ ఆశలను చిగురింపజేసిన `వసంతం' చిత్రం ఆహ్లాదకరంగా వుంది. చిగురించిన ఆశలతో ప్రేమికుల జీవితాలు హాయిగా సాగాలంటే ఆ ప్రేమికులు ఎలా నడుచుకోవాలో వివరిస్తుంది `వసంతం'.



జన్మదిన శుభాకాంక్షలు



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి
పార్లమెంటు సభ్యుడు

వెంకటగిరి నియోజకవర్గాన్ని
ప్రగతి పథంలో నడిపిస్తున్న
ఇందిరాప్రియదర్శిని అవార్డు గ్రహీత,
మరియు పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారికి

మా హార్థిక జన్మదిన శుభాకాంక్షలు.
ఇటువంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ...




తుంగా దయాకర్‌రెడ్డి
సంగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు



తుంగా గిరిధర్‌రెడ్డి
జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు, నెల్లూరు



తుంగా ఇందూధర్‌రెడ్డి
కాంగ్రెస్ నాయకులు, నెల్లూరు




శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి
శాసనసభ్యురాలు, వెంకటగిరి

GOKULA KRISHNA COLLEGE OF ENGINEERING

(Affiliated to J.N.T. University and approved by AICTE) (Sponsored by - Sri Krishna Educational Society)

Behind RTC Depot, Sullurpet, Nellore, A.P. - 524121. ☎: 08623-241777 / 244004

కాళంగి నదీ తీరాన ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన గదులు, మంచి లేబరేటరీ సదుపాయాలతో,
సుశిక్షితులైన అధ్యాపకుల ఆధ్వర్యంలో విద్య, క్రమశిక్షణ, మంచి నడవడికే ధ్యేయంగా విద్యను బోధిస్తున్న **గోకుల కృష్ణా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్** మేనేజ్‌మెంట్, నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థినీ, విద్యార్థులకు స్వాగతం పలుకుతుంది.



మా కళాశాల ప్రత్యేకతలు

- మా కళాశాల ISTE ఇన్‌స్టిట్యూషన్ మెంబర్
- GRE, TOEFEL & GATE కొరకు ప్రత్యేక శిక్షణ
- 164 కంప్యూటర్లు కల్గియున్న విశాలమైన కంప్యూటర్ లేబరేటరి
- 8,000 పైచిలుకు ఇంజనీరింగ్ పుస్తకాలతో పాటు 48 దేశీయ, విదేశీయ జర్నల్స్ కల్గియున్న సువిశాలమైన పెద్ద లైబ్రరీ.
- స్వంత లగ్జరీ బస్సులతో విద్యార్థులకు నాయుడుపేట నుండి మరియు సూళ్లూరుపేట KRP క్వార్టర్స్ నుండి రవాణా సౌకర్యం
- I.I.A. సర్వేలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో అత్యుత్తమ కళాశాలగా గుర్తింపు
- విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల ఆవరణలోనే వేర్వేరు అధునాతన సౌకర్యములతో కూడిన హాస్టలు వసతి
- హాస్టలు విద్యార్థులకు ప్రతిరోజు సా॥ 6 గం॥ నుండి 8 గం॥ వరకు సంబంధిత లెక్చరర్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ
- SHAR (సతీష్ ధావన్ స్పేస్ సెంటర్)కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలు మరియు ఇతర పరిక్రమలకు చెందిన ప్రముఖులతో గెస్ట్ లెక్చర్స్
- ప్రతిరోజు సా॥ 4 గం॥ నుండి 6 గం॥ వరకు క్రీడా సదుపాయం

Admissions For NRI Seats *(As per University Rules)* **For 2003 - 04**

Electronics & Communication Engg.	(ECE)	-	60
Electronics & Electrical Engg.	(EEE)	-	60
Computer Science Engg.	(CSE)	-	60
Information Technology Engg.	(IT)	-	60

Eligibility : Pass in Intermediate Examination or Equivalent Examination with minimum 50% marks or Qualified in EAMCET for 2003-04.

Interested Candidates may contact : **Principal/A.O.** *Immediately*

M. Naga Raju, B.Tech.
Administrative Officer

***Prof.* J.R. Somayajulu** M.Tech(IT)., Ph.D.
Principal

Cell : 94402 03242

Seats will be alloted on First Come First Served Basis

Published by N. Dalendra Prasad at Zamindyot Press, Ph: 091-861-2327354, Offset Printing at Zamindyot Press, Nellore.